teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 11 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 12 జూన్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ముగ్గురు కొత్తగా మంత్రులకు శాఖల కేటాయింపు

### శాఖలు కేటాయిస్తూ ప్రకటన విడుదల



హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపు అంశం బుధవారం కొలిక్కివచ్చింది. గడ్డం వివేక్ వెంకటస్వామికి న్యాయ, కార్మిక, క్రీడా శాఖలు కేటాయించారు. అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలు కేటాయించారు. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక శాఖ, వాణిజ్య పన్నుల శాఖలు కేటాయిస్తూ ప్రకటన విడుదలైంది. వీరంతా నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు సెక్రటేరియట్ చాంబర్లు సిద్ధం అయ్యాయి.



# సర్కారు బడుల్లోనూ ప్రీ ప్రైమరీ తరగతులు



### ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం

### ఉత్తర్వులు సైతం జారీ చేసిన రాష్ట్ర సర్కార్

తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ప్రైవేట్ స్కూళ్లకే పరిమితమైన ప్రీ ప్రైమరీ తరగతులను సర్కారు బడుల్లో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

## యాంటీ ర్యాగింగ్ అండర్‌టేకింగ్‌లు సమర్పించండి

### లేదా చర్యలు తీసుకోండి సంస్థలకు యూజీసీ వార్నింగ్

న్యూ ఢిల్లీ, జూన్ 11 (తీన్మార్ న్యూస్): విద్యార్థులు మరియు కంప్లైయన్స్ అండర్‌టేకింగ్‌లను తప్పనిసరిగా సమర్పించని సంస్థలు, యాంటీ ర్యాగింగ్ అండర్‌టేకింగ్‌లను సమర్పించాలని మరియు 30 రోజుల్లోపు అన్ని విద్యార్థుల నుండి ఆన్‌లైన్ అండర్‌టేకింగ్‌లను పొందాలని యూజీసీ ఆదేశించింది. క్యాంపస్‌లో ర్యాగింగ్‌ను నిరోధించడానికి తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను అందించాలని ఈ సంస్థలను కోరింది. నిర్ణీత గడువులోపు పాటించడంలో

మిగతా 2 లో

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission





## సింగర్ మంగ్లీకి తెలంగాణ పోలీసులు స్ట్రాంగ్ వార్నింగ్

- పార్టీలో మద్యంతో పాటూ గంజాయి వాడినట్టు గుర్తింపు
- రిసార్ట్ పై పోలీసుల దాడిలో మంగ్లీ దురుసు ప్రవర్తన
- 48 మందికి గంజాయి టెస్ట్ నిర్వహణ
- వారిలో 9మందికి పాజిటివ్
- తెలంగాణ పోలీస్ ట్విట్టర్ వేధికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం

02





## ఫోన్ ట్యాపింగ్ కేసులో ముగిసిన ప్రభాకర్ సిట్ విచారణ

- రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్న అధికారులు
- ఈనెల 14న మరోసారి విచారణకు రావాలని ఆదేశాలు

02




## మాంగళ్య బహుళ అంతస్తుల బిల్డింగ్ సీజ్

- మాంగళ్య షాపింగ్ మాల్ అసలు రంగు బయట్టబయలు
- జీహెచ్ఎంసీ అధికారుల తనిఖీల్లో వెలుగుచూసిన వాస్తవాలు
- ఈ షాపింగ్ మాల్ ని హీరోయిన్ కీర్తి సురేష్ ఓపెన్ చేయడం విశేషం

హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో మాంగళ్య షాపింగ్ మాల్ గురించి తెలీని వారు ఉండరు. ఎప్పుడూ ఎదో ఒక స్పెషల్ ఆఫర్ తో కస్టమర్స్ ని ఆకట్టుకుంటూ ఉంటుంది ఈ షాపింగ్ మాల్. ముఖ్యంగా మహిళలకు కావాల్సిన వెరైటీ కలెక్షన్స్ తో నిత్యం రద్దీగా ఉంటుంది. ఇక హైదరాబాద్ లో దాదాపు ప్రతి ఏరియాలో ఈ షాపింగ్ మాల్ బ్రాంచ్ ఉంటుంది. అయితే

మిగతా 2 లో

## రైల్వే తత్కాల్ టికెట్లకు కేంద్రం కొత్త నిబంధనలు

- కేవలం ఆధార్ ధ్రువీకరణ ఉన్న వ్యక్తులే అవకాశం
- జులై 1న తత్కాల్ విషయంలో నిబంధనల అమలు
- ఈ మేరకు అన్ని జోన్లకు తాజాగా సర్క్యులర్ జారీ




న్యూ ఢిల్లీ, జూన్ 11 (తీన్మార్ న్యూస్): రైల్వే తత్కాల్ టికెట్లకు సంబంధించి కేంద్రం కొత్త నిబంధనను తీసుకొచ్చింది. కేవలం ఆధార్ ధ్రువీకరణ ఉన్న వ్యక్తులే జులై 1 నుంచి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పించినున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. ఈ మేరకు అన్ని జోన్లకు తాజాగా సర్క్యులర్ జారీ చేసింది. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్/ యాప్‌లో ఆధార్ అథంటికేటెడ్ వ్యక్తులకే టికెట్ బుకింగ్ అవకాశం కల్పించాలి అని రైల్వే శాఖ తన సర్క్యులర్‌లో పేర్కొంది. అలాగే, జులై 15 నుంచి

మిగతా 2 లో



## కెసిఆర్‌ను 18 ప్రశ్నలు అడిగిన పీసీ ఘోష్ కమిషన్

- కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో భాగంగా 50 నిమిషాలపాటు హాజరు
- ప్రాజెక్టుకు సంబంధించిన పుస్తకాన్ని కమిషన్ ఛైర్మన్‌కు అందజేత

.. వివరాలు 2లో



## విడుదలైన టెట్ టెస్ట్ హాల్ టికెట్లు

జూన్ 18 నుంచి 30 వరకు రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు

02

## గ్రూప్-1పై దాఖలైన పిటిషన్‌పై విచారణ వాయిదా

### ఈ నెల 30కి వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు



.. వివరాలు 2లో



02

## ప్రధాని మోడీ నేతృత్వంలో కేబినెట్ భేటీ

### 11ఏళ్ల బీజేపీ పాలనలో పనుల గురించి ప్రజలకు వివరించాలి : మంత్రులకు మోడీ సూచనలు

## వనమహోత్సవం కార్యక్రమాన్ని మహోద్యమంలా తీసుకోవాలి

### ఫారెస్టు అధికారులకు మంత్రి సురేఖ సూచనలు



హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టదలిచిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ఫారెస్టు డిపార్టుమెంటు అధికారులు మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్ళాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. వృక్షో రక్షిత రక్షితః నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని

మిగతా 2 లో



## గత ప్రభుత్వంలోని మూడు పథకాలు పెద్ద స్కామ్

- కాళేశ్వరం ప్రాజెక్టు, ధరణి, మిషన్ భగీరథ పథకాలు మోసం
- పింక్ బలగాన్ని పెంచుకొని ప్రజలపై దౌర్జన్యం చేశారు
- బీఆర్ఎస్ పై మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు
- మీడియాతో చిట్ చాట్ మంత్రి వ్యాఖ్యలు

02


# సర్కారు బడుల్లోనూ ప్రీ ప్రైమరీ తరగతులు

హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ప్రైవేట్ స్కూళ్లకే పరిమితమైన ప్రీ ప్రైమరీ తరగతులను సర్కారు బడుల్లో ప్రవేశపెట్టాని నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్ర శిక్షణలో భాగంగా రాష్ట్రంలోని 210 ప్రభుత్వ స్కూళ్లలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల ప్రారంభానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వంటి ప్రీ ప్రైమరీ తరగతులు అందుబాటులో లేకపోవడంతో తల్లిదండ్రులు ఇంకో ఆప్షన్ లేక పిల్లలను ప్రైవేట్ పాఠశాలకు పంపుతున్నారు. ఇదే అదునుగా భావిస్తోన్న కొన్ని ప్రైవేట్ స్కూల్స్ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులకు కూడా ముక్కుపిండి వేలల్లో ఫీజులు వసూల్ చేస్తున్నాయి. ఈ ఫీజుల భారం భరించలేక చాలా మంది పేరెంట్స్ పిల్లలను ప్రీ ప్రైమరీ స్కూలింగ్‌కు దూరంగా ఉంచి నేరుగా ఒకటవ తరగతిలోనే జాయిన్ చేస్తున్నారు. ఇలాంటి వారందరికి ప్రభుత్వ తాజా భారీగా ఉపశమనంగా కల్పిస్తోంది. విద్యా శాఖ నిర్ణయంతో పేద, మధ్య తరగతి తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గనుంది.




## మాంగళ్య బహుళ అంతస్తుల బిల్డింగ్‌ను సీజ్

మొదటి పేజీ తరువాయి




జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారుల తనిఖీల్లో మాంగళ్య షాపింగ్ మాల్ అసలు రంగు బయటపడింది. బుధవారం హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో అనుమతులు లేకుండా నిర్మించిన మాంగళ్య బహుళ అంతస్తుల బిల్డింగ్ ను సీజ్ చేశారు అధికారులు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో నిర్మించిన మాంగళ్య బహుళ అంతస్తుల భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు జీహెచ్ఎంసీ సర్కిల్ 15 టౌన్ ప్లానింగ్ అధికారులు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు అధికారులు. ఇదిలా ఉండగా జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేసిన ఈ షాపింగ్ మాల్ గత ఏడాది సెప్టెంబర్ లో హీరోయిన్ కీర్తి సురేష్ ఓపెన్ చేయడం విశేషం. ఇది హైదరాబాద్ లో 20వ మాంగళ్య స్టోర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కొత్త స్టోర్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పట్టు, ఫ్యాన్సీ, కంచి, ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు, కిడ్స్, ఎత్నిక్ వెర్ మెన్స్ అండ్ ఉమెన్స్, వివాహాది శుభకార్యములకు ప్రత్యేక వస్త్రాలు మాంగళ్య షాపింగ్ మాల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు కీర్తి సురేష్.

## రైల్వే తత్కాల్ టికెట్లకు "కేంద్రం" కొత్త నిబంధనలు

మొదటి పేజీ తరువాయి

తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్ బేస్డ్ ఓటీపీ కూడా తప్పనిసరి చేస్తున్నట్లు కేంద్రం తెలిపింది. రైల్వే శాఖకు చెందిన టికెట్ బుకింగ్ కౌంటర్లు, అధీకృత ఏజెంట్లు తత్కాల్ టికెట్లు బుక్ చేయాలంటే వ్యక్తుల మొబైల్‌కు వచ్చే ఆధార్ ఓటీపీని ఎంటర్ చేయాల్సి ఉంటుందని తన సర్క్యులర్‌లో పేర్కొంది. దీంతో పాటు అధీకృత ఏజెంట్లకు తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు తొలి 30 నిమిషాల పాటు అవకాశం ఇవ్వబోమని స్పష్టంచేసింది. అంటే ఏసీ తరగతులకు ఉదయం 10.30 గంటల తర్వాత, నాన్ ఏసీ తరగతులకు ఉదయం 11.30 గంటల తర్వాత మాత్రమే టికెట్ బుకింగ్‌కు వెసులుబాటు కల్పించనున్నారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, ఐఆర్‌సీటీసీ తమ సిస్టమ్స్‌లో మార్పులు చేసుకోవాలని రైల్వే శాఖ సూచించింది. అనధికారిక టికెట్ బుకింగ్‌లను నిలిపివేయడానికి గానూ రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

### 24 గంటల ముందే వెల్లడి

ట్రైన్ బయల్దేరడానికి కంటే నాలుగు గంటల ముందు మాత్రమే ప్రస్తుతం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న టికెట్ల స్టేటస్ తెలుస్తోంది. ఇకపై 24 గంటల ముందే ఆ వివరాలు వెల్లడించేందుకు రైల్వే శాఖ సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా బికనేర్ డివిజన్‌లో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టినట్లు రైల్వే బోర్డుకు చెందిన సీనియర్ అధికారి వెల్లడించారు. వెయిటింగ్ లిస్ట్ టికెట్ కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ప్రయోగాత్మకంగా దీన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

## ప్రధాని మోడీ నేతృత్వంలో కేబినెట్ భేటీ

న్యూ ఢిల్లీ, జూన్ 11 (తీన్మార్ న్యూస్): ప్రధాని మోడీ నేతృత్వంలో బుధవారం కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 11ఏళ్ల బీజేపీ పాలనలో చేసిన మంచి పనుల గురించి ప్రజలకు వివరించాలని మోడీ మంత్రులకు సూచించారు. తమ తమ సొంత విజయాలను తెలియజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో మోడీ మంత్రులకు క్లాస్ సైతం తీసుకున్నారు. మంత్రులు తమ తమ శాఖలపై దృష్టి పెట్టాలని, అదే విధంగా అనవసర ప్రకటనలు చేయవద్దని హెచ్చరించారు. ఇక ఈ సమావేశంలో బళ్లారి- చికజాజూరు రైల్వే డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ లైన్ నిర్మాణంతో పశ్చిమ తీరంలో ఉన్న మంగళూరు పోర్టుకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు సికింద్రాబాద్, హైదరాబాద్‌కు కనెక్టివిటీ లభిస్తుందని రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. చిత్రదుర్గ, బళ్లారి, అనంతపురం మీదుగా లైన్‌ను నిర్మిస్తారు. ఈ రైల్వే లైన్ కోసం రూ.3342 కోట్ల బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## గ్రూప్-1పై దాఖలైన పిటిషన్‌పై విచారణ వాయిదా




హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1పై దాఖలైన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ నెల 30వ తేదీకి తెలంగాణ హైకోర్టు వాయి దా వేసింది. గ్రూప్-1 మెయిన్స్ లో అక్రమాలు జరిగాయని అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లపై న్యాయ స్థానంలో విచారణ జరిగింది. పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాం కణంలో అక్రమాలు జరిగాయని పిటిషన్‌దారులు పేర్కొన్నారు. అయితే గత నెల అభ్యర్థుల పిటిషన్లపై వాదనలు కొనసాగాయి. పునఃమూల్యాంకనం లేదా మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని అభ్యర్థులు కోరారు. దీనికి సమాధానంగా నిపుణులతో మూల్యాంకనం చేయించామని అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని టీజీపీఎస్సీ తరఫున న్యాయవాది వాదన వినిపించారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే అభ్యర్థులు నష్టపోతారని పబ్లిక్ సర్వీస్ కమిషన్ కోర్టుకు వివరించింది. దీంతో ధ్రువపత్రాలు పరిశీలించవచ్చని హైకోర్టు ఆదేశించింది. అయితే గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని 4 పిటిషన్లను గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థులు దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకేట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటర్ దాఖలు చేసేందుకు టీజీపీఎస్సీ, ఇతర లాయర్లు సమయం కోరారు. దీంతో విచారణ ఆలస్యమైతే ఎంపికైన వారికి ఇబ్బందులు ఉంటాయని, వినిపించిన వాదనలే మళ్లీ వినిపించవద్దని హైకోర్టు సూచించింది. తదుపరి వాదనలు ఈ నెల 30వ తేదీన వింటామని విచారణను వరకు వాయిదా వేసింది.

## కెసిఆర్‌ను 18 ప్రశ్నలు అడిగిన పీసీ ఘోష్ కమిషన్



హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ చీఫ్ మాజీ సీఎం కేసీఆర్ బుధవారం కాళేశ్వరం విచారణ కమిషన్ ముందు హాజరైన సంగతి తెలిసిందే. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో జరిగిన అక్రమాలపై దర్యాప్తు చేస్తున్న జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని పీసీ ఘోష్ కమిషన్ గులాబీ బాసుకు 18 ప్రశ్నలు సంధించినట్టు తెలుస్తోంది. తెలంగాణ ప్రభుత్వం నియమించిన కమిషన్ మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా బ్యారేజీల ప్లానింగ్, డిజైన్, నిర్మాణం, నాణ్యత నియంత్రణ, నిర్వహణలో అవకతవకలను విచారిస్తోంది. అందులో భాగంగా బుధవారం కేసీఆర్ హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో 50 నిమిషాల పాటు కమిషన్ ముందు హాజరైన కేసీఆర్ కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినట్టు సమాచారం. ప్రాజెక్ట్ రీడిజైన్, నీటి లభ్యత, సాంకేతిక అంశాలు, ఆర్థిక నిర్ణయాలు, అనుమతులపై కమిషన్ 18 ప్రశ్నలు అడగగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నీటి లభ్యత ఆధారంగా చేపట్టినట్లు తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్యల కారణంగా మేడిగడ్డకు స్థలం మార్చినట్లు వివరించారు. ఇది కేంద్ర జల సంఘం, మహారాష్ట్ర అభ్యంతరాల వల్ల తీసుకున్న సాంకేతిక నిర్ణయమన్నారు. బ్యారేజీల స్థల ఎంపిక, అన్నారం, సుందిల్లా బ్యారేజీల డిజైన్ మార్పులు వంటివి ఇంజనీర్ల సలహాలు, %ఔ్రాజూా% సిఫార్సుల మేరకు జరిగాయని ఈ నిర్ణయాలన్నీ కేబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే తీసుకున్నామని కేసీఆర్ స్పష్టం చేశారు. బ్యారేజీల్లో నీటి నిల్వపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, ప్రాజెక్ట్ నిర్మాణానికి అన్ని అనుమతులు జల శక్తి మంత్రిత్వ శాఖ టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదం, జూన్ 2018లో తీసుకున్నామని, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ రీఇంజనీరింగ్, దాని కీలక అంశాలను వివరిస్తూ కేసీఆర్ ఒక నివేదికను కమిషన్‌కు సమర్పించారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన పుస్తకాన్ని కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్‌కు అందజేశారు.

## వనమహోత్సవం కార్యక్రమాన్ని మహోద్యమంలా తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి



ఆమె పునరుద్ఘాటించారు. వన మహోత్సవం-2025 పోస్టరు బుధవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. పోస్టరు ఆవిష్కరణలో తెలంగాణ అటవీ ప్రధాన సంరక్షణాధికారిణి డాక్టర్ సువర్ణ, సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, సోషల్ ఫారెస్టు రామలింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఈ ఏడాది తలపెట్టబోయే వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. అన్నివర్గాల వారు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. నాటిన ప్రతీ మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పండ్ల మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటువారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా 19.04 కోట్లు నాటినట్టు మంత్రి సురేఖ గుర్తు చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషధ మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సురేఖ ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని ఈ నేపథ్యంలో అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆ విధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు. ఈ దఫా వనమహోత్సవంలో ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు చెప్పారు.

## యాంటీ ర్యాగింగ్ అండర్‌టేకింగ్‌లు సమర్పించండి

మొదటి పేజీ తరువాయి

విఫలమైతే యూజీసీ గ్రాంట్లు మరియు నిధులను ఉపసంహరించుకోవడంతో సహా నియంత్రణ చర్యలు తీసుకోవచ్చని యూజీసీ హెచ్చరించింది. పాటించడంలో విఫలమైతే నిబంధనలను బహిరంగంగా బహిర్గతం చేయడానికి మరియు గుర్తింపు రద్దు లేదా అనుబంధాన్ని ఉపసంహరించుకునే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకుంటారు, ఇది తదుపరి సమీక్షకు లోబడి ఉంటుంది.

## సింగర్ మంగ్లీకి తెలంగాణ పోలీసులు స్ట్రాంగ్ వార్నింగ్







రంగారెడ్డి, జూన్ 11 (తీన్మార్ న్యూస్): ఫోక్ సింగర్ మంగ్లీకి తెలంగాణ పోలీసులు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా చేవెళ్లలోని రిసార్ట్‌లో స్నేహితులకు పార్టీ ఇవ్వగా అందులో మద్యంతో పాటూ గంజాయి వాడినట్టు పోలీసులు గుర్తించారు. కాగా రిసార్ట్ పై పోలీసులు దాడి చేసిన సమయంలో వీడియోలు తీవయవద్దంటూ మంగ్లీ దురుసుగా ప్రవర్తించింది. దీనిపై తెలంగాణ పోలీస్ ట్విట్టర్ వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్న రిసార్ట్ పై పోలీసులు దాడి చేశారని పేర్కొంది. చట్టాలు పాటించకుండా ఎలా పడితే అలా వ్యతిరేకంగా వ్యవహరిస్తామంటే పోలీసులు ఝులిపించి గాడినపెట్టాల్సివస్తుందని హెచ్చరించింది. ఎంతటి ప్రముఖులైనా డ్రగ్స్ లాంటి వాటిని వాడే వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడం అంటూ వార్నింగ్ ఇచ్చింది. ఇదిలా ఉంటే చేవెళ్లలోని త్రిపుర రిసార్ట్ లో మంగళవారం రాత్రి ఈ పార్టీ జరిగింది. పార్టీలో నటి దివితో పాటూ పలువురు సెలబ్రెటీలు సైతం హాజరయ్యారు. ఈ ఈవెంట్‌కు 50 మంది హాజరుకాగా 48 మందికి గంజాయి టెస్ట్ నిర్వహించారు. వారిలో 9మందికి పాజిటివ్ వచ్చింది. అంతే కాకుండా అనుమతి లేకుండా పార్టీలో విదేశీ మద్యం కూడా వినియోగించినట్టు తెలుస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ముగిసిన "ప్రభాకర్" సిట్ విచారణ



హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, సిట్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బుధవారం సిట్ విచారణ ముగిసింది. దాదాపు 9 గంటలపాటు సుదీర్ఘంగా ఆయనను సిట్ అధికారులు విచారించారు. ఆయన వద్ద ఉన్న రెండు ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈనెల 14న మరోసారి విచారణకు రావాలని అధికారులు ప్రభాకర్ రావుకు తెలియజేశారు. దీంతో మరోమారు ఆయన సిట్ ముందుకు రానున్నారు. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో %ూా%1 నిందితుడుగా ఉన్న ప్రభాకర్ రావు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014-2023 మధ్య రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై 2024 మార్చి 10న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఆ తర్వాత ప్రభాకర్ రావు అమెరికాకు పరారయ్యారు. మే 29న సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు ప్రభాకర్ రావుకు వన్-టైమ్ ట్రావెల్ పర్మిట్ జారీ చేస్తూ, మూడు రోజుల్లో భారత్‌కు తిరిగి రావాలని, విచారణకు హాజరు కావాలని పేర్కొనడంతో జూన్ 9న విచారణకు హాజరయ్యారు. మరోసారి విచారణకు పిలుపు రావడంతో నేడు కూడా సిట్ ముందుకు రాగా, 14న కూడా విచారణకు రావాలని ప్రభాకర్ రావుకు అధికారులు తెలియజేశారు.

## విడుదలైన టెట్ టెస్ట్ హాల్ టికెట్లు

హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్టేట్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ హాల్ టికెట్లు విడుదల అయ్యాయి. ఈ పరీక్షలు జూన్ 18 నుంచి 30 వరకు రోజుకు రెండు సెషన్లలో (ఉదయం 9:00 నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:00 నుంచి 4:30 వరకు) కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ రూపంలో నిర్వహించబడతాయి. ఈ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ https://tgtet.aptonline.in/tgtet లేదా tstet.cgg.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేయడానికి అభ్యర్థులు తమ జర్నల్ నంబర్, పుట్టిన తేదీ వంటి లాగిన్ వివరాలను ఉపయోగించాలి. హాల్ టికెట్‌లో అభ్యర్థి పేరు, రోల్ నంబర్, ఫోటో, సంతకం, పరీక్ష తేదీ, సమయం, పరీక్ష కేంద్రం వివరాలు, పరీక్ష రోజు సూచనలు వంటి ముఖ్యమైన సమాచారం ఉంటుంది. అభ్యర్థులు హాల్ టికెట్‌లోని వివరాలను జాగ్రత్తగా తనిఖీ చేసి, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే పరీక్ష అధికారులను హెల్ప్‌లైన్ నంబర్లు: 8121045156, 8121045157, 8121045158 లేదా ఇమెయిల్: helpdesk.tstet@cgg.gov.in) సంప్రదించాలి. పరీక్ష రోజున హాల్ టికెట్‌తో పాటు ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ లేదా డ్రైవింగ్ లైసెన్స్) తప్పనిసరిగా తీసుకెళ్లాలి. టీఎస్ టెట్ 2025 పరీక్షలు పేపర్-1 (1 నుంచి 5వ తరగతి ఉపాధ్యాయ పోస్టులకు) మరియు పేపర్-2 (6 నుంచి 8వ తరగతి ఉపాధ్యాయ పోస్టులకు) కోసం నిర్వహించబడతాయి. ప్రతి పేపర్‌లో 150 బహుళైచ్ఛిక ప్రశ్నలు ఉంటాయి, పరీక్ష వ్యవధి 2 గంటల 30 నిమిషాలు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి 30-45 నిమిషాల ముందుగా చేరుకోవాలి.

## గత ప్రభుత్వంలోని మూడు పథకాలు పెద్ద స్కామ్



ములుగు, జూన్ 11 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి బీఆర్ఎస్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ములుగు పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు పథకాలు పెద్ద స్కామ్ అని పేర్కొన్నారు. గులాబీ పార్టీ నాయకులు డబ్బా కొట్టుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టు, ధరణి, మిషన్ భగీరథ పథకాలు భారీ మోసం అని, వీటిలో ఆ పార్టీ కీలక నేతలు ఇష్టారీతిన దండుకున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టుల పేరుతో పింక్ బలగాన్ని పెంచుకొని, ప్రజలపై దౌర్జన్యం చేశారని అన్నారు. తెలంగాణ జాతిపితను అని ప్రకటించుకున్న కేసీఆర్, నేడు విచారణ కమిషన్ ముందు నిలుచున్నారని ఎద్దేవా చేశారు. ఏ తప్పు చేయకపోతే ఈరోజు ఈ గతి ఎందుకు పడుతుంది అని ప్రశ్నించారు. తప్పు చేసినవారు ఎంతటి వాళ్ళైనా సరే వదిలే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# పాఠశాలల పునః ప్రారంభాన్ని పండగ వాతావరణంలో జరపాలి

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 11 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభాన్ని పండగ వాతావరణంలో జరపాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర తెలిపారు. పాఠశాలలు పున ప్రారంభంపై ఆయన బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర మాట్లాడుతూ పండగ వాతావరణంలో పాఠశాల లను పునః ప్రారంభం కావాలని తెలిపారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కలగాలని శు భాకాంక్షలు తెలిపారు. పాఠశాలలు. ప్రారంభం రోజునే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫామ్స్ అందజేయాలన్నారు. విద్యార్థుల హాజరు నమోదును మొదటి రోజు నుంచే కచ్చితంగా నమోదులు చేయాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. పాఠశాలల పున ప్రారంభం అవుతున్నందున జూన్ 12 గురువారం అన్ని పాఠశాలల్లో పండగ వాతావరణం, సందడి ఉండాలని అన్నారు. పాఠశాలను పండగ వాతావరణంలో ప్రారంభించి విద్యార్థులను, తల్లిదండ్రులను ఆహ్వానించి వేడుకలా చేయాలని తెలిపారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రారంభం రోజున విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా చూడాలన్నారు. బడిబాటను పకడ్బందీగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, బడి బయటి పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. విద్యార్థుల నమోదును విద్యా శాఖ యాప్ లో నమోదులు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు నమోదును మొదటి రోజు నుంచే ఖచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల నమోదు గత సంవత్సరం కంటే పెరగాలని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, వర్క్ బుక్స్, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అలాగే శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే బోధన అంశాలను, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలు తెలియచేసి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# బ్లాక్ బెల్ట్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు

### బెల్ట్ సర్టిఫికెట్ అందించిన బివిఎం చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి



కొత్తకోట, జూన్ 11 (తీన్మార్ న్యూస్): బుధవారం కొత్తకోట పట్టణంలోని భారతీ విద్యా మందిర్ హైస్కూల్ ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో చీఫ్ ఎగ్జామినేర్ క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ గారి సాధ్యంలో బ్లాక్ బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సీనియర్ మాస్టర్ ఇంతియాజ్ విద్యార్థులు ఎగ్జామ్ ఇవ్వడం జరిగింది ఈ విద్యార్థులు వివిధ విభాగాలలో చక్కటి ప్రతిభ కనబరిచి బెల్టు సర్టిఫికెట్ సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీ విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బెల్టు సర్టిఫికెట్ అందించడం జరిగింది వారు మాట్లాడుతూ కరాటే అనేది చిన్న వయసు నుంచి నేర్చుకుంటే విద్యార్థులకు క్రమశిక్షణ మేధస్సు ఆరోగ్యంగా ఉంటారని మన స్కూల్లో గత 25 సంవత్సరాల నుండి శిక్షణ ఇస్తున్నారని, భవిష్యత్తులో కూడా వారి సమస్త కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది. బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు గండు వైష్విక్ తేజ్, ఎస్ నందన్ లను వారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫౌండర్స్ ఎగ్జామినే జి హరీష్ యాదవ్ జాఫర్ సాదిక్ ఎస్.కె బాబా అజ్మీర్ పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



పరకాల, జూన్ 11 (తీన్మార్ న్యూస్): బుధవారం పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ బుజ్జన్న జన్మదినాన్ని పురస్కరించుకొని శాయంపేట మండల కేంద్రంలో ముఖ్య అతిథిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కుట్కూరి దేవేందర్ రెడ్డి మరియు డైరెక్టర్స్ శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజిరెడ్డి ,దాసరి బిక్షపతి, పెండ్యాల కుమారస్వామి, ఎండి రంజాన్, బొమ్మ కంటి రుద్రమదేవి చంద్రమౌళి, బుడేమే రాజయ్య , భోగం కమల లు హాజరై బాణసంచ కాల్చి,శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాయంపేట, పరకాల మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మీ సేవా కేంద్రాలలో పారదర్శకమైన సేవలు అందించాలి

### ఈడీఎం శ్రీకాంత్ వెల్లడి

### చిట్యాల మండలంలో మీ సేవా కేంద్రాలను తనిఖీ



చిట్యాల, జూన్ 11 (తీన్మార్ న్యూస్): మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలు, సౌకర్యాలను పరిశీలించారు ఈడీఎం శ్రీకాంత్. మీ సేవా కేంద్రాల నిర్వాహకులు సమయ పాలన పాటించాలని, మీ సేవా కేంద్రాల అందించే సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన రుసుము మాత్రమే తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఏవైనా సమస్యలున్నట్లయితే సంబంధిత అధికారులకు తెలియచేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాలు ప్రధాన విధి అని అన్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించిన ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాలకు సేవల కోసం వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు పిల్లలతో కళకళలాడాలి

### ఒత్తిడిలేని ఆట పాటలతో పూర్వ ప్రాథమిక విద్యను అందించడమే లక్ష్యం

### అందులో భాగంగానే ఈ అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం

### రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)




ములుగు జిల్లా, జూన్ 11 (తీన్మార్ న్యూస్): అంగన్వాడీ కేంద్రాలు పిల్లలతో కళకళలాడాలని, ఎలాంటి ఒత్తిడిలేని ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న అమ్మ మాట - అంగన్వాడీ బాట ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని

బుధవారం ములుగు %×జణా% ప్రాజెక్టు పరిధిలోని వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం లో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలసి జిల్లాలో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా ఉండకూడదని, రాష్ట్రం లో 3 సం.లు నిండిన ప్రతీ బిడ్డ ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించాలనే గొప్ప లక్ష్యం తో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని,

అందులో భాగంగానే ఈ రోజు ఈ "అమ్మ మాట - అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. చదువంటే బరువులు మోసే యంత్రాల్లా పిల్లలను మార్చడం కాదని, బాధ్యత కల్గిన పౌరులుగా ఎదిగేలా వారిని తీర్చిదిద్దడమని

అన్నారు. నేటి సమాజంలో చదువుల పేరు మీద పిల్లలపై ఎన్నో విధాలుగా ఒత్తిడి పెరుగుతుందని, దాని కారణంగా వారు ఎన్నో ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇలాంటి ఇబ్బందులకు దూరంగా పిల్లకు ఆహ్లాదకరంగా ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తల్లి ఒడిలో నుండి అంగన్వాడీ బడి లోకి వస్తున్న పిల్లలందరికీ నాణ్యం విద్యను అందించడం కోసం అదే తల్లి ప్రేమతో వారికి సరైన విద్యా బుద్ధులు నేర్పేలా అంగన్వాడీ టీచర్లకు ఇదివరకే ముందస్తు శిక్షణ ఇవ్వడం జరిగిందని, అంగన్వాడీ కేంద్రాలన్నీ ప్రీ స్కూల్స్ గా పని చేస్తాయని, ఈ ప్రీ స్కూల్స్ లలో పిల్లలకు ఎలాంటి మానసిక ఒత్తిడి లేని ఆట పాటలతో కూడిన విద్యాభ్యాసం, నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని రాష్ట్రంలో మొదటిసారిగా అంగన్వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ ని ఈ రోజు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తద్వారా పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా, బాధ్యతాయుతంగా ఎదుగుతారని ఆశా భావం వ్యక్తం చేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల సంక్షేమానికి మన ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే అంగన్వాడీ టీచర్లు, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని పెంచడం జరిగిందని అన్నారు. నాణ్యమైన సరుకులు పొందడం మన హక్కు, లబ్ధిదారులు తీసుకుంటున్న సరుకుల్లో ఏమైనా నాణ్యత లోపిస్తే వెంటనే వెనక్కు పంపించి నాణ్యమైన సరుకులను మాత్రమే పొందాలని, వాటినే లబ్ధిదారులకు అందించాలని సూచించారు. అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ తల్లితండ్రులు 3 నుండి 5 సం.లోపు వయస్సున్న తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రం లో చేర్పించి వారు పూర్వ ప్రాథమిక విద్యను పొందేలా చూడాలని జిల్లాలోని తల్లి తండ్రులకు పిలుపునిచ్చారు. అనంతరం నల్లగుంట అంగన్వాడీ కేంద్రం లో కొత్తగా ప్రీస్కూల్ (పూర్వ ప్రాథమిక విద్యలో చేరిన చిన్నారులకు మంత్రి, జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం తో కలిసి అక్షరాభ్యాసం చేయించారు. అదేవిధంగా 5 సం.లు వయస్సు నిండి ప్రాథమిక పాఠశాలకు ప్రమోట్ అయిన పిల్లలు ప్రత్యేక వస్త్రధారణలో రాగా వారికి మంత్రి సర్టిఫికెట్లు ప్రధానం చేసి "గ్రాడ్యుయేషన్ డే" నిర్వహించారు. అనంతరం జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ తో కలిసి ఆవిష్కరించారు. ములుగు జిల్లాను బాలకార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్ పిల్లతో ఈ కార్యక్రమంలో ఆర్ జె డి ఝాన్సీ లక్ష్మీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, సి డి పి ఓ లు, శిరీష, ప్రేమలత, విజయ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి (DCPO) J. ఓంకార్, జిల్లాలోని వివిధ ICDS ప్రాజెక్టుల పరిధిలోని సూపర్వైజర్లు, DWO కార్యాలయం, DCPU, CHL, సఖి& DHEWల సిబ్బంది, ములుగు ICDS ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ప్రీ స్కూల్ లో చేరిన పిల్లల తల్లితండ్రులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం

### అధికారులు తప్పు చేస్తే చర్యలు తప్పవు : రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ములుగు జిల్లా, జూన్ 11 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని నిరుపేద రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, ఈ చట్టం ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రం లోని రైతు వైదికలో మంత్రి సీతక్కతో పాటు ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్ పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని భూభారతి చట్టం రెవిన్యూ అవగాహన సదస్సు నిర్వహించారు. భూ సమస్యల గురించి రైతులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు తెచ్చిన ధరణి చట్టంతో రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, పేద రైతులకు న్యాయం జరగకుండా పెద్ద రైతులకు న్యాయం జరిగిందని అన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన ఈ చట్టంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి వీలు కల్పించడం జరిగిందని, అర్హులైన వారందరికీ అండగా ఉండేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, అధికారులు తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ వ్యవసాయం సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు పట్టాలు అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అనేక అంశాలతో భూ భారతి చట్టాన్ని పొందుపరిచారని, చట్టం అమలుపై రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా తీసుకొని విజయవంతం చేశారని అన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ భూములపై హక్కులు పొందడానికి చట్టం ఎంతగానో దోదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, రైతులు సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# రాబందులకు రైతుబంధు


### సర్వే నంబర్ 33లో అక్రమంగా బై నంబర్‌ల సృష్టి

### భూభారతి అవగాహన సదస్సులో వెలుగుచూసిన మోసం

### భూ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తుల డిమాండ్

### తక్షణమే సమస్య పరిష్కారానికి తహసీల్దార్ హామీ





గోరుకొత్తపల్లి, జూన్ 11, (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గోరుకొత్తపల్లి మండలం, కొండరావుపేట గ్రామపంచాయతీలో బుధవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో రైతుబంధు పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న అక్రమార్కులపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని 33 సర్వే నంబర్‌లో కొందరు వ్యక్తులు అక్రమంగా బై నంబర్‌లను సృష్టించి, కేవలం రైతుబంధు పథకం లబ్ధి మరియు బ్యాంకు రుణాల కోసం పట్టాలను పొంది, స్థానిక రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామ యువకులు, ప్రజలు గోరుకొత్తపల్లి మండల తహసీల్దార్ సమక్షంలో ఫిర్యాదు చేశారు.

కొండరావుపేట గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన ఈ సదస్సులో, ఈ భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేశారు. అక్రమంగా పట్టాలు చేయించుకున్న వారి వల్ల నిజమైన రైతులు తమ హక్కులను కోల్పోతున్నారని, ఇది రైతుబంధు పథకం ఆశయానికే విరుద్ధమని వారు వాపోయారు. గ్రామస్తుల ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన తహసీల్దార్, ఈ సమస్యను పరిశీలించి, తక్షణమే పరిష్కరిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అక్రమంగా సృష్టించిన బై నంబర్‌లను రద్దు చేసి, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ -భవిష్యత్ తరాల కోసమే

### రాజకీయ లబ్ధి కోసమే కాలేశ్వరం కమిషన్

### కెసిఆర్ మచ్చలేని నాయకుడు నిలిచిపోతారు

### మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి



ములుగు, జూన్ 11 (తీన్మార్ న్యూస్): కాలేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుగుతున్న నేపథ్యంలో, తెలంగాణకు జీవనదిగా నిలిచిన ఈ ప్రాజెక్టును రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ కించపరుస్తున్న విషయంలో నిరసనగా మరియు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్మన్ హైదరాబాద్‌లోని %దీ=ఖ% భవన్ వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రైతుల భవిష్యత్తు కోసం కేసీఆర్ తీసుకున్న దూరదృష్టి నిర్ణయానికి మద్దతుగా తన స్థానం స్పష్టంగా ప్రకటించారు. ఈ నిరసనలో భాగంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ %–% భవిష్యత్ తరాల కోసం కేసీఆర్ దూరదృష్టి అని, కాళేశ్వరం ఓ సక్సెస్‌ఫుల్ ప్రాజెక్టు అని వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేందర్‌సింగ్ కితాబు ఇచ్చారు అని చెప్పుకొచ్చారు. అలాగే కాళేశ్వరాన్ని ఇంజినీరింగ్ మార్వెల్‌గా పొగుడుతూ డిస్కవరీ చానెల్ ఓ డాక్యుమెంటరీనే ప్రసారం చేసింది అని కాళేశ్వరం భారత్‌లోనే అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టు అంటూ అమెరికా పత్రిక వాషింగ్టన్ పోస్ట్ కొనియాడరు అని తెలియజేశారు. ఇలా ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఇంజినీరింగ్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తలు,పత్రికలు మన కాళేశ్వరాన్ని వేనోళ్ల ప్రశంసించాయి అని అన్నారు. కాళేశ్వరం ఓ అద్భుతమని సుప్రీంకోర్టే ఇటీవల వ్యాఖ్యానించింది అని అయినా, కాళేశ్వరం పై బురదజల్లేందుకు కాంగ్రెస్ పెద్దలు చేయని విషప్రచారంలేదు అని అన్నారు. తెలంగాణ అభివృద్ధి చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్ట్, రాష్ట్రానికి నీటివనరుల పరంగా వరద అని నిలిచింది అని అన్నారు. ఈ విప్లవాత్మకమైన ప్రాజెక్ట్ రూపకల్పనలో, నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి, నాయకత్వ నైపుణ్యం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తోంది అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 16 జిల్లాలకు పైగా సాగునీరు అందించి, లక్షలాది ఎకరాలకు జీవనం పోసింది అని నీటి ఎద్దడి వలన చెరువులు ఖాళీగా ఉండే రోజుల నుంచి, ఏడాది పొడవునా సాగు సాధ్యమయ్యే స్థాయికి చేరుకోవడంలో కేసీఆర్ పాలన కీలక పాత్ర పోషించింది అని తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద పంపింగ్ ప్రాజెక్ట్‌లలో ఒకటిగా గుర్తింపు పొందిందని, సుమారు 45 లక్షల ఎకరాల సాగునీటి లబ్ధి చేకూరిందని, ఎన్నో గ్రామాలకు తాగునీటి సమస్యలకు పరిష్కారం అని అలాగే తెలంగాణ వ్యవసాయ రంగ పునరుత్థానానికి మార్గం చూపింది ఈ కాలేశ్వరం అని తెలియజేశారు. కేసీఆర్ దృఢ సంకల్పం,విశాల దృష్టికోణం వల్లే ఈ ప్రాజెక్ట్ స్థాయి ఈరోజు అంతర్జాతీయ గుర్తింపు పొందింది అని అన్నారు. నీటిని పచ్చని భవిష్యత్తుగా మలచాలన్న ఆయన సంకల్పమే తెలంగాణ రైతన్నల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది అని అన్నారు. తెలంగాణ ప్రజలు ధన్యులయ్యారు అని ఎందుకంటే వారికి కేసీఆర్ వంటి దూరదృష్టి కలిగిన నాయకుడు దొరికాడని సంతోషించారు అని అన్నారు. కానీ కొన్ని దుష్టశక్తుల వల్ల అధికారానికి కేసీఆర్ దూరమైన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారు అని అన్నారు. తెలంగాణ అభివృద్ధి ప్రదాత, తెలంగాణ రూపకర్త, రాష్ట్ర ఏర్పాటులో చావును ముద్దాడిన నాయకుడు అయిన కేసీఆర్ ను విచారించడం అంటే సీత అగ్ని ప్రవేశంతో సమానమే అని అన్నారు. ఇప్పుడే ప్రజలకు కాంగ్రెస్ పాలన అర్థం అవుతుంది. దేశంలో కాంగ్రెస్ పతనమైతే రాష్ట్రంలో ఇక కాంగ్రెస్ అనే పదమే ఉండదు. ఆ రోజులు దగ్గర్లోనే ఉన్నాయి అని ఈరోజు నుంచి కాంగ్రెస్ పతనానికి నాంది అని తెలియజేశారు. అగ్ని ప్రవేశం చేసిన సీతమ్మ లాగ, లంకను గెలిచిన శ్రీరాముడి లా కేసీఆర్ మచ్చ లేకుండా నిలిచిపోతారు అని అన్నారు. కాంగ్రెస్ దుష్ట పాలనకు అంతం ఆరంభం అయ్యింది అని,కేసీఆర్ ను అనుమానించడం అంటే యావత్ తెలంగాణ సమాజాన్ని తప్పు పట్టడమేనని దీనికి కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలియజేశారు.

# గ్రామ రెవెన్యూ సదస్సులపై అవగాహన పెంచుకోవాలి

**విద్యాసంస్థల పునర్ ప్రారంభంకు సిద్ధంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, జూన్ 11 (తీన్మార్ న్యూస్): బుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ గూడూరు మండలంలోని మట్టేవాడ ఆశ్రమ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రం, రెవెన్యూ సదస్సును, మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ అంగన్వాడి కేంద్రం, ప్రైమరీ స్కూల్ లను ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025, రెవెన్యూ గ్రామసభల పై రైతులు ప్రత్యేకంగా అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులను పక్కాగా వినియోగించుకోవాలన్నారు. వేసవి సెలవుల అనంతరం విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలు, పునర్ ప్రారంభం కానున్న నేపథ్యంలో గత వారం రోజులుగా (మిషన్ మూడ్) యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక అధికారులు విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాల సానిటేషన్, పరిశుభ్రత విద్యుత్, ఫ్యాన్స్, టేబుల్స్, టాయిలెట్స్ క్లాస్ రూమ్స్, బ్లాక్ బోర్డ్, యూనిఫార్మ్స్,తదితర అన్ని సౌకర్యాలను సిద్ధం చేస్తూ ఒక పండుగ వాతావరణం లో పాఠశాలలను ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే ప్రభుత్వం సూచించిన ప్రకారము బడిబాట కార్యక్రమం వాడవాడల, గ్రామ గ్రామాన, నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యాబోధనలు , అందిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు పిల్లలకు అవగాహన కల్పిస్తున్నారు, ప్రభుత్వ పాఠశాలలు విద్యాసంస్థలలో అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన బలవర్ధకమైన ఆహారాన్ని మధ్యాహ్నం భోజనంగా అల్పాహారంగా న్యూట్రిషన్ ఫుడ్ గా అందించడం ద్వారా ప్రభుత్వ సంస్థలలో హాజరు శాతం పెంచేందుకు ప్రత్యేక అధికారులు హెచ్ఎంలు కాంప్లెక్స్ ఇన్చార్జులు ప్రతి ఒక్కరు ఒక ఉద్యమం రూపంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ఉన్నారు అని చెప్పారు. ఇప్పటికే ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో విద్యాసంస్థలు అంగన్వాడీ కేంద్రాలు ఆరోగ్య కేంద్రాలు తనిఖీలు నిర్వహించి ఎలాంటి జాప్యం లేకుండా ఏర్పాటులను చేస్తున్నారు. అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారం అందిస్తూ పిల్లల యొక్క లెర్నింగ్ లెవెల్స్ శారీరక ఎదుగుదల మానసిక ఎదుగుదల తదితర (5) అంశాలపై దృష్టి పెట్టాలని అంగన్వాడి టీచర్స్ కు ఆదేశాలు జారీ చేశారు. క్లాస్ రూమ్లు అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యను అందించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, సిడిపిఓలు నిలోఫర్, శిరీష, సంబంధిత విద్యాసంస్థలు అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ఉన్నారు.

## దిశ సమావేశం వాయిదా

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 11 (తీన్మార్ న్యూస్): గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఐ డి ఓ సి కార్యాలయంలో జరుగనున్న దిశా కమిటీ సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి నిర్వహించనున్న కమిటీ సమావేశం తేదీని త్వరలో ప్రకటించగలమని ఆయన చెప్పారు. కావున జిల్లాకు చెందిన పార్లమెంట్, శాసనమండలి, శాసనసభ్యులు, ఎంపీపీలు, దిశా కమిటీ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు కమిటీ సమావేశం వాయిదా పడిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు.

## ఆయిల్ పామ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్



వరంగల్ జిల్లా, జూన్ 11 (తీన్మార్ న్యూస్): ఆయిల్ పామ్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

నర్సంపేట డివిజన్ పరిధిలో ఆయిల్ ఫాం సాగు చేసిన రైతుల కాపుదశకు వచ్చిన వాటి నుండి సేకరించిన గెలలను రైతులు విక్రయించడం కొరకు ఆయిల్పాం కంపెనీ తరఫున కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట డివిజన్లో ప్రారంభించు కోవడం జరిగిందని, ఇప్పటివరకు సాగు చేసినటువంటి ఆయిల్ ఫామ్ యొక్క సాగు 6000 ఎకరాల వరకు ఉందని, ఇంకా రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు. మార్కెట్ సమస్య, దళారుల సమస్య, కోతుల సమస్య, ధరల సమస్య లేనటువంటి పంట ఆయిల్ పామ్ దీనికి రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెద్ద రైతులు ఎత్తున సాగు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రతి ఏడాది స్థిరమైన ఆదాయం వచ్చే విధంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు. ఆయిల్ ఫామ్ పండించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందిన రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ రామ్ చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జిఎం నారాయణ, డిహెచ్ఎస్ వో జి అనసూయ, ఉద్యాన అధికారులు జ్యోతి తిరుపతి రాకేష్ మరియు రైతులు పాల్గొన్నారు. అనంతరం గెలలు కొనుగోలు చేసిన తర్వాత రైతుకు చెక్కు రూపంలో ప్రభుత్వ నిర్ణయించిన ధర ప్రకారం డబ్బులు చెల్లించడం జరిగింది.

## బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత




జనగామ జిల్లా, జూన్ 11 (తీన్మార్ న్యూస్): జూన్ 11వ తేదీన ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా కార్మిక సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో పోస్టర్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల బాల్యాన్ని, హక్కులను పరిరక్షించడం మనందరి బాధ్యత అన్నారు. పిల్లలు ఆటపాటలతో విద్యను అభ్యసించేలా చేయడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించాలన్నారు. తల్లిదండ్రులు సమాజంలో బాల కార్మికత్వానికి వ్యతిరేకంగా అవగాహన పెంపొందించాలని, చట్టాలను కఠినంగా అమలు చేయడమే కాకుండా, మానవీయ దృక్పథంతో స్పందించాలని, పాఠశాలలకు దూరంగా పిల్లలు ఎవరూ ఉండరాదన్నారు. బాల్యాన్ని పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని, సంబంధిత శాఖలు, యంత్రాంగాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులపై అవగాహన కొరకు ర్యాలీలు చేపట్టాలని, అధికారులతో చర్చా వేదికలు ఏర్పాటు చేయాలని, బాల కార్మికుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ ,జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ రవికుమార్, స్కోప్ ఎన్జీవో కోఆర్డినేటర్ మనోజ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**ఏర్పాట్లపై ప్రిన్సిపాల్స్ తో సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



హనుమకొండ జిల్లా, జూన్ 11 (తీన్మార్ న్యూస్): 2025-26 విద్యా సంవత్సరం గురువారం నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గురుకుల డిగ్రీ కళాశాలల్లోని వివిధ కోర్సులు, ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. గురుకుల డిగ్రీ కళాశాలలో అందిస్తున్న కోర్సులలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గురుకుల విద్యాలయాల్లో ప్రభుత్వం నాణ్యమైన విద్యా బోధనతోపాటు కల్పిస్తున్న వసతులు, అత్యున్నత ప్రమాణాలు కలిగిన అధ్యాపకులతో విద్యా బోధన, క్రీడలు, కెరీర్ గైడెన్స్, ప్రాంగణ ఎంపికలతో పాటు జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో అనుసంధానం ఉన్న వివరాలను తెలియజేస్తూ గురుకులాల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. గురుకులాల్లో వసతులను కల్పించేందుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. మడికొండ విద్యార్థినికి ఐఐటీ ఎంట్రన్స్ లో అత్యుత్తమ ర్యాంక్ మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని జి. సిందుజ జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ర్యాంకును సాధించినట్లు ప్రిన్సిపల్, జిల్లా సమన్వయ అధికారిణి ఉమామహేశ్వరి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఐఐటీలో ప్రవేశాలకు సంబంధించి 336వ ర్యాంకును సింధుజ సాధించినట్లు తెలిపారు. విద్యార్థిని సాధించిన ప్రతిభను తెలియజేస్తూ రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి ఐఐటి ప్రవేశాలలో 336వ ర్యాంకు సాధించి స్ఫూర్తిగా నిలవడం పట్ల కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## జస్టిస్ పీసీ ఘోష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా, జూన్ 11 (తీన్మార్ న్యూస్): సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ కు బుధవారం చేరుకోగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జస్టిస్ పిసి ఘోష్ ను కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పీవీ విజ్ఞాన కేంద్రం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ జిల్లా, జూన్ 11 (తీన్మార్ న్యూస్): పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనుల గురించి పర్యాటక శాఖ డిఈఈ ధన్ రాజ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెయింటింగ్, ప్లంబింగ్, డోర్స్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రంలో ఆహ్లాదాన్ని పరిచే విధంగా మొక్కలు నాటాలన్నారు. గ్యాలరీలో ఫర్నిచర్, ఫోటోలు, జ్ఞాపికలను ఏర్పాటు చేయాలన్నారు. పీవీ విజ్ఞాన కేంద్రం సమగ్ర వివరాలను తెలిపే విధంగా బ్రోచర్లను సిద్ధం చేయాలన్నారు. పీవీ విజ్ఞాన కేంద్రం తుది దశ నిర్మాణ పనులు రెండు వారాల్లో పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలన్నారు. అదేవిధంగా విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి మహిళా సంఘం సభ్యులకు వారం రోజుల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. ఏర్పాటు చేసే క్యాంటీన్ లో ఏ ఏ ఆహార పదార్థాలు ఉండాలి, నిర్వహణ ఏ విధంగా చేయాలనే అంశాలను మహిళా సంఘం సభ్యులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఏఈ జీవన్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులు నియంత్రించాలి

**ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు డిఈఓకి వినతి**




ములుగు, జూన్ 11 (తీన్మార్ న్యూస్): ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులు నియంత్రించాలి ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు %ణజూ% గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిలి ములుగు: జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో విద్యారంగానికి సంబంధించిన మౌలిక వస్తువులు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, తదితర విద్యార్థులకు కావలసిన వస్తువులన్నీ పాఠశాలలోనే అమ్ముతూ విద్యా వ్యాపారం చేస్తున్న అదేవిధంగా ప్రభుత్వం నిర్వహించిన నిబంధనలు ఫీజుల చట్టాలను తదితర ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న విచ్చలవిడిగా ఫీజుల దోపిడి చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై సర్వేలు చేసి ఆయా పాఠశాలలపై తగు చర్యలు తీసుకోగలరని ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఏఐఎస్ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ మాట్లాడుతూ విచ్చలవిడిగా ప్రైవేటు విద్యాసంస్థలు చెలరేగుతున్నాయని ఫీజుల దోపిడీ అరికట్టాలని ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో మౌలిక వసతులు ఉండాలని వారు కోరారు అదేవిధంగా విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వారు డిఈఓ ను కోరారు. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నారా దిలీప్, అనుముల రాజకుమార్, వేణు, నవీన్, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## బడుల్లో, అంగన్వాడీ కేంద్రాలలో, ఆరోగ్య కేంద్రాలలో శానిటేషన్ చేపట్టాలి

**మంచి విద్యా వైద్యాన్ని అందించాలి**



మహబూబాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఐఏఎస్, మహబూబాబాద్ ఆదేశాల ప్రకారం తేదీ. 11.06.2025, బుధవారం నాడు నెల్లికుదురు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జినుగు మరియన్న మండల ప్రత్యేక అధికారి, జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి వారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి. బాలరాజు, తహసీల్దార్ నరేష్, మండల విద్యాధికారి రామ్ దాస్, మండల పంచాయతీ అధికారి బి. పద్మ, ప్రభుత్వ వైద్యురాలు డా. శారద, ప్రభుత్వ వెటెరినరీ డా. శ్రీనివాస్ మరియు మిషన్ భగీరథ మండల ఇంజనీర్ అరుణ్, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ సుమలత, అంగన్వాడీ మండల అధికారి విజయ లక్ష్మి, అన్ని శాఖల అధికార్లతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న బడి బాట కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపినారు. అలాగే ముఖ్యంగా వైద్య శాఖ తరుపున వైద్య సిబ్బందిని మోహరించి అన్నిరకాలుగా సీసనల్ వ్యాదుల పై అవగాహన చేస్తూ మెరుగైన సేవలు నిరంతరం అందించాలని తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ తరుపున అంగన్వాడీ కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలని పోషకాహార లోపాలు లేకుండా పిల్లలను శ్రద్ధగా చూడాలని తెలిపారు. విధ్యా శాఖ తరుపున బడులు, అంగన్వాడీ కేంద్రాలు తిరిగి ప్రారంభం అవుతున్నాయి కనుక బడులల్లో పారిశుధ్య పనులు పిచ్చి మొక్కల తొలగింపు, తదితర పనులు ముమ్మరంగా చేసి తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వసతి గృహాలలో టాయిలెట్స్, వంట గదులు, స్టోర్ రూమ్ లు, పిల్లల నివాస గదులు, మొదలైనవి అన్నింటిలో అన్నిరకాలుగా పారిశుధ్య పనులు చేపట్టి రెడీ చేయాలని తెలిపారు. పుస్తకాలు, యూనీఫార్మ్ దుస్తులు విద్యార్థులకు సక్రమంగా పంపిణీ చేయాలని తెలిపారు. నాణ్యతతో కూడిన విద్యను అందించాలి. వసతి గృహాలలో మెనూ పాటిస్తూ వేడి వేడి తాజా నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి.కవిధ్యుత్ శాఖ తరుపున వంగిన స్తంభాలు, లూస్ లైన్స్ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ శాఖ తరుపున సక్రమంగా త్రాగు నీరు అందించాలని తెలిపారు.క అన్ని శాఖలు సమన్వయంతో సీసన్ లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. అందరూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి.

## కమిషన్ పేరిట కక్ష సాధింపు చర్యలు

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, జూన్ 11 (తీన్మార్ న్యూస్): నీళ్లు నిధులు నియామకాల నినాదంతో తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించి, ఆ గమ్యాన్ని ముద్దాడి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన యోధుడు పోరాట వీరుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా ఏర్పాటు చేసిన కమిషన్ ముందుకి బుధవారం రోజున కేసీఆర్ హైదరాబాద్ లోని బీఆర్కే భవన్ కు హాజరు కాగా అక్కడికి దాస్యం వినయ్ భాస్కర్ పశ్చిమ నియోజకవర్గ శ్రేణులతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తాగునీటి, సాగునీటి తండ్లాటను తీర్చిన అపర భగీరథుడు కేసీఆర్ ని అన్నారు. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయానికి కనీసం ఒక్క పంటకు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని, కేసీఆర్ రెండున్నర ఏళ్లలో తాగునీటి సాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టుల పునరుద్ధరణ, రీ డిజైన్ లతో గోదావరి, కృష్ణ నది జలాలను ఒడిసిపట్టి తెలంగాణ మాగాణాలకు తరలించారని కొనియాడారు. తెలంగాణకు సాగు, తాగు నీరు విషయంలో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం... నీళ్లు ఇచ్చిన కేసీఆర్ పై నిందలు మోపడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలతోనే కేసీఆర్ గారిని ఇబ్బంది పెట్టాలని, తెలంగాణను మళ్లీ ఎడారిగా చేయాలని చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ దర్శనీకత, కార్య దక్షతతోనే సాగునీటి ప్రాజెక్టులు పూర్తై, తెలంగాణ కోటి ఎకరాల మాగణం సాకారం అయింది, మూడు కోట్ల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి తో దేశంలోనే తెలంగాణ అగ్ర భాగాన నిలిచింది. తెలంగాణలో నీలి విప్లవం, హరిత విప్లవం సృష్టించిన సృష్టికర్త కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ కమిషన్లు కేసీఆర్ ను తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేసినా ప్రజల హృదయాల్లో ఆయన సాగునీటి తాగునీటి అవసరాల కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.

# పరిశ్రమలు రాకుండా బీఆర్ఎస్ మోకాలడ్డు

- గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం
- అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు
- పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, జూన్ 11:** తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండిపడ్డారు. గద్వాలలో ఇథనాల్ కంపెనీని అడ్డుకోవడం వెనక బిఆర్ఎస్ ఉందన్నారు. 2025-26 నాటికి పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో కేంద్రం నిర్ణయం మేరకే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోంది. భూములను పరిశ్రమ యాజమాన్యమే కొనుగోలు చేసింది. నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభమైతే యువతకు ఉద్యోగాలు వచ్చి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భారాస మాత్రం రాజకీయ ఎజెండాతో ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటోంది. గత ఓటమి నుంచి భారాస గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని శ్రీధర్‌బాబు అన్నారు. ఇకపోతే ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటుకు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా హెచ్చరించారు. యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# రాజగోపాల్ రెడ్డి అభిమానుల ఆందోళన

### మంత్రి పదవి రాకపోవడంపై నిరసనలు

### పదవులకన్నా ప్రజలే ముఖ్యమన్న రాజగోపాల్

**నల్గొండ, జూన్ 11:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో ఆయన అభిమానులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. కావాలనే పదవి రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో చండూరులో ఇద్దరు యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే.. తాము వాటర్ ట్యాంక్‌పై నుంచి దూకేస్తామంటూ వారు బెదిరించారు. దీంతో స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని.. వారిని కిందకు దింపేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు తనకు మంత్రి పదవి రాకపోవడంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. కొత్తగా మంత్రి పదవులు పొందిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఆయన ఏమన్నారంటే.. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. ఈ రోజు నేను మంత్రిగా లేక పోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పని చేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నానన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను ఇటీ-వల పునర్వ్యవస్థీకరించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కొత్త వారికి ఆ కేబినెట్‌లో చోటు కల్పించారు. అయితే ఈ కేబినెట్‌లో తమకు చోటు దక్కుతోందంటూ పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు ఆశించారు. కానీ వారికి చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో వారంతా తీవ్ర నిరాశ చెందారు. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు- మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు.. సదరు ఆశావాహుల ఇళ్లకు వెళ్లి బుజ్జగించిన సంగతి తెలిసిందే. ఇక ఈ జాబితాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఉన్నారు. ఆయన కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆయన్ని సైతం పార్టీ పెద్దలు బుజ్జగించినట్లు- సమాచారం. అదీకాక రేవంత్ రెడ్డి కేబినెట్‌లో పలువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాల సమీకరణాల దృష్ట్యా వివిధ వర్గాల వారికి ఈ కేబినెట్‌లో చోటు- కల్పించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అందులోభాగంగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురికి కేబినెట్‌లో చోటు- కల్పించింది. ఇంకోవైపు రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మరో మూడు మంత్రి పదవులను భర్తీ చేయాల్సి ఉంది. వాటిని భవిష్యత్తులో భర్తీ చేసే అవకాశముందని పార్టీ వర్గాల్లో ఒక చర్చ అయితే నడుస్తోంది.

# ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

### వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు

### అడ్లూరికి సంక్షేమం..

### శ్రీహరికి క్రీడలు, యువజనం

**హైదరాబాద్,జూన్11 :** తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలుకేటాయించారు. సిఎం రేవంత్ ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు.. అలాగే వాకాటి శ్రీహరికి పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు- సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

# కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

- తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు
- ఇరిగేషన్‌పై కేసీఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- విచారణల పేరుతో కేసీఆర్ వెంట్రుక కూడా రేవంత్ రెడ్డి పీకలేడు
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జూన్ 11:** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుశా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయ-ంమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేదు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

# గిరిజన జాతి మరింత జాగృతం కావాలి

### గిరిజన పుస్తకావిష్కరణలో కోదండరామ్



**హైదరాబాద్, జూన్ 11 :** గిరిజన జాతి మరింత జాగృతం కావాలని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. 1961లో నాటి జనాభా గణన సందర్భంగా రిజిస్ట్రార్ ఆఫ్ ఇండియా ప్రచురించిన పుస్తకాన్ని తెలుగులో ప్రొఫెసర్ జాటోత్ రాజారాం, ఆంగ్లంలో ముదావత్ రామునాయక్ అనువదించారు. '1961లో బంజారా గిరిజనుల జీవనం' పుస్తకాన్ని బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్రొఫెసర్ ఎం.కోదండరాం ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు 1961లో బంజారా గిరిజనుల జీవనం పుస్తకం ఎంతో దోహదపడుతుందన్నారు. బంజారాల జీవితాన్ని ప్రతిబింబించే ఆనాటి గిరిజనుల జీవన స్థితిగతులపై రూపొందించిన ఆంగ్ల మోనోగ్రాఫ్ ను నేటితరాలకు ఉపయోగపడేలా తెలుగులో అనువదించడం అభినందనీయ మన్నారు. గిరిజన జాతి జాగృతం కోసం ఇలాంటి పుస్తకాలు మరెన్నో రావాల్సిన అవసరం ఉందన్నారు. పుస్తక ప్రతులను ప్రభుత్వ అధికారులకు అందజేయాలని, అప్పుడు బంజారా గిరిజనుల జీవనం, వారి సంస్కృతి, సంప్రదాయాలు అందరికీ తెలుస్తాయని అన్నారు. కార్యక్రమానికి తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రతినిధి డి.ఎస్.ఎస్.ఆర్. కృష్ణ అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన అధ్యక్షుడు అంగోత్ రాంబాబునాయక్, ప్రేమ్‌చంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నిబద్ధ రాజకీయనేత: హరీష్ రావు




**హైదరాబాద్, జూన్ 11:** తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

# ట్యాపింగ్ కేసులో ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

### దాదాపు 9 గంటల పాటు అధికారుల ప్రశ్నలు

### తెలియదు...జ్ఞాపకం లేదంటూ సమాధానం

### 14న మరోమారు విచారణకు రావాలని ఆదేశం



**హైదరాబాద్,జూన్11 :** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగిసింది. ప్రభాకర్ రావును 9 గంటల పాటు సిట్ అధికారులు విచారించారు. జూన్ 14న మరోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు ఆదేశించారు. నేడు సుదీర్ఘంగా ప్రభాకర్ రావుని సిట్ ప్రశ్నించింది. చాలా ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానాలను దాటవేశారు. కొన్ని ప్రశ్నలకు అధికారికం, వ్యక్తిగతం అంటూ సమాధానాలు ఇచ్చారు. ఇంకొన్ని వాటికి అయితే తెలీదు, గుర్తులేదు అంటూ ప్రభాకర్ రావు సమాధానం ఇచ్చారు. కొంత సమాచారాన్ని ధ్రువీకరించలేను అంటూ సిట్ అధికారులతో చెప్పారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో జూన్ 14న ప్రభాకర్ రావు, ప్రణీత్ రావులను కలిపి సిట్ విచారించనునట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రభాకర్ రావు నుంచి సిట్ స్వాధీనం చేసుకోలేదు. అయితే కొన్నింటికి రాత పూర్వకంగా సమాధానాలు తీసుకుంది. జూన్ 9న ప్రభాకర్ రావు సిట్ ముందు హాజరైన విషయం తెలిసిందే. సిట్ అధికారులు ఆయనను దాదాపు 8 గంటల పాటు- విచారించారు. ఈ కేసులో ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ముందు ఉంచి ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు, అంతకు ముందు జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఆయన వాడిన అధికారిక, అనధికారిక సెల్‌ఫోన్లను తమకు అప్పగించాలని సిట్ అధికారులు మొదటిరోజు ఆదేశించారు. సెల్‌ఫోన్లతో పాటు- ల్యాప్‌టాప్, మ్యాక్ నోట్‌బుక్‌లను సైతం తీసుకురావాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ1గా ఉన్నారు. కేసు నమోదైన సమయంలోనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ఆయన తిరిగి రాకపోవడంతో పోలీసులు పాస్‌పోర్టు రద్దు చేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో జూన్ 8న రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. ఇప్పటికే ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేశారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు- తెలుస్తోంది.

# చట్టాలను ధిక్కరిస్తే చర్యలు తప్పవు

### పోలీస్ శాఖ ఘాటు హెచ్చరిక

**హైదరాబాద్,జూన్11:** సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకల్లో విదేశీ మద్యం, గంజాయి లభ్యమైన విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని ఓ రిసార్టులో జరుగుతున్న మంగ్లీ బర్త్‌డే పార్టీపై రాత్రి 2 గంటల సమయంలో చేవెళ్ల పోలీసులు దాడి చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీ, పార్టీ నిర్వాహకుడు, రిసార్ట్ నిర్వాహకుడు, గంజాయి పాజిటివ్‌గా తేలిన ఓ వ్యక్తిపై కేసులు నమోదు చేశారు. తాజాగా దీనిపై తెలంగాణ పోలీస్ తమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ పెట్టింది. చట్టాలను ధిక్కరించి ఎలా పడితే అలా వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేసింది. అలా చేస్తే లాఠీలు ఝుళిపించి గాడిన పెడతామని పేర్కొంది.





# బడిగంటలు మోగే వేళ.. సమస్యల గుదిబండ!

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ధ..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పడ్డాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్ధితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయో ద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు. విద్యారంగానికి పూర్వ వైభవం కూడా వస్తుంది.




# రఘువంశీ హత్యను అంగీకరించిన సోనమ్

## మా సోదరిని ఉరి తీయండన్న సోదరుడు

## రఘువంశీ కుటుంబాన్ని క్షమాపణలు కోరిన గోవింద్





**ఇండోర్, జూన్ 11:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసు దాదాపు ఓ కొలిక్కి వచ్చింది. తన భర్త రాజా రఘువంశీని తానే హత్య చేయించానని సోనమ్ అంగీకరించినట్టు సమాచారం. తన భర్త హత్యలో తన ప్రమేయం ఉన్నట్టు సోనమ్ అంగీకరించిందని సిట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సోనమ్ సోదరుడు గోవింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన సోదరే ఈ హత్య చేసినట్టు తాను నమ్ముతున్నానని, ఆమెను ఉరి తీయాలని గోవింద్ వ్యాఖ్యానించాడు రాజా రఘువంశీ కుటుంబ సభ్యులను కలుసుకున్న గోవింద్ వారిని ఓదార్చాడు. వారికి క్షమాపణలు తెలియజేశాడు. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను చూస్తుంటే రాజా రఘువంశీ హత్యలో తన సోదరి ప్రమేయం ఉన్నట్టు అర్థమవుతోందని, ఆమెతో తమ కుటుంబం సంబంధాలు తెంచుకుందని గోవింద్ అన్నాడు. ఈ కేసులో నిందితులుగా ఉన్న వాళ్లందరూ సోనమ్ స్నేహితుడు రాజ్ కుశ్వాహాకు తెలిసిన వాళ్లే అని గోవింద్ ధ్రువీకరించాడు. ఈ కేసులో దోషిగా తేలితే తమ సోదరిని ఉరి తీయాలని గోవింద్ అన్నాడు.కాగా, రాజా రఘువంశీ కేసులో నిందితులందరినీ పోలీసులు బుధవారం షిల్లాంగ్ తీసుకెళ్లారు. అక్కడ సిట్ బృందం వీరిని విచారించింది. వారి ఎదుట సోనమ్ తన నేరాన్ని అంగీకరించినట్టు సమాచారం. దీంతో మెజిస్ట్రేట్ ఎదుట సోనమ్ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని, దానిని వీడియో టేప్ చేయాలని పోలీసులు భావిస్తున్నారు. సోనమ్ వాంగ్మూలం ఆధారంగా ఈ కేసు దాదాపు కొలిక్కివచ్చేలాగ కనిపిస్తోంది. మేఘాలయ పోలీసులు కేసులో ప్రధాన నిందితురాలైన రాజా రఘువంశీ భార్య సోనమ్‌ను ఉత్తరప్రదేశ్ నుంచి, రఘువంశీపై దాడిచేసి హతమార్చిన కిరాయి హంతకులను మధ్యప్రదేశ్ నుంచి ట్రాన్సిట్ రిమాండ్‌పై షిల్లాంగ్‌కు తీసుకొచ్చి సదార్ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. ఈ విచారణ సందర్భంగా తన భర్త రాజా రఘువంశీని తానే హత్య చేయించినట్లు విచారణ సందర్భంగా మేఘాలయా పోలీసులు ఎదుట సోనమ్ ఒప్పుకున్నట్లు తెలిసింది. దీంతో ఆమె వాంగ్మూలాన్ని మెజిస్ట్రేట్ ఎదుట రికార్డ్ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మే 23 నుంచి ఆ జంట ఆచూకీ లేకుండా పోయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు జూన్ 2న ఉత్తర కాసీ కొండల్లోని లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనిపించింది. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితుల నుంచి పలు వివరాలు రాబడుతున్నారు.

# యూపీఐ లావాదేవీలపై సర్‌ఛార్జీ విధించం

## ఛార్జీలు విధిస్తున్నారంటూ మీడియాకథనాలు

## తోసిపుచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ




**న్యూఢిల్లీ, జూన్ 11:** యూపీఐ లావాదేవీలపై ఎటువంటి ఛార్జీలు విధించబోమని కేంద్రం తెలిపింది. ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు- ఆంగ్ల మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై కేంద్రం స్పందించింది. అవన్నీ ఊహాగానాలే అంటూ కొట్టి పారేసింది. అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయంటూ పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీంతో వీటికి సహకరించాలనే లక్ష్యంతో ఎండీఆర్ ఛార్జీలను విధించాలని కేంద్రం భావిస్తోందంటూ వార్తలు వచ్చాయి. వ్యాపారుల వార్షిక ఆదాయం ఆధారంగా కాకుండా, లావాదేవీ విలువ ఆధారంగా ఎండీఆర్ విధించేందుకు చర్చలు జరుగుతున్నాయని, యూపీఐ ద్వారా రూ. 3,000కు పైబడిన లావాదేవీలపై ఈ ఛార్జీలు విధించే యోచనలో కేంద్రం ఉందనేది ఆ వార్తల సారాంశం. బ్యాంకులు, ఫిన్టెక్ సంస్థలు, ఎన్‌పీసీఐ వంటి వాటాదారులతో సంప్రదింపుల అనంతరం ఒకటి లేదా రెండు నెలల్లో యూపీఐ లావాదేవీలపై రుసుము విధించే విషయంపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదంటూ కేంద్రం ఖండించింది. యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ వసూలు చేస్తారంటూ వచ్చిన వార్తలు పూర్తి ఊహాజనితమని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ప్రచారం తప్పుదారి పట్టించేదిగా ఉందని తెలిపింది. నిరాధారమైన, సంచలనం సృష్టించే ఊహాగానాలు పౌరుల్లో అనవసరమైన అనిశ్చితి, భయాందోళనలకు కారణమవుతాయంటూ ఎక్స్‌లో పేర్కొంది. యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపింది. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

# దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

## ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి

## అధికార వర్గాల సమాచారం

**న్యూఢిల్లీ, జూన్ 11:** దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్‌ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్‌ఎఫ్7 మరియు ఎక్స్‌ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట


## నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు

## గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్, జూన్ 11:** ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ. 10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ. 20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ. 2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

# ఉగ్రవాదులకు చోటు లేకుంటే లాడెన్ ఎలా ఉన్నాడు

## పాక్‌కు విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రశ్న



**బ్రస్సెల్స్,జూన్11 :** యూరోపియన్ యూనియన్ నేతలతో చర్చల కోసం విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బ్రస్సెల్స్‌లో ఉన్నారు. ఈ పర్యటనలో పాకిస్తాన్ తీరును మరోసారి ఆయన ఎండగట్టారు. కాశ్మీర్‌లో ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఘర్షణను ఉగ్రవాదంపై భారత్ తీసుకుంటున్న చర్యలుగా చూడాలని, కేవలం ఇరు దేశాల మధ్య సరిహద్దు సమస్యగా చూడొద్దని వెస్టర్న్ దేశాలకు పిలుపునిచ్చారు. యూరోపియన్ న్యూస్ వెబ్‌సైట్ యూరాక్టివ్‌తో మాట్లాడుతూ, యూరప్‌లో మారుతున్న భౌగోళిక రాజకీయాలు, భవిష్యత్తులో మెరుగైన ఈయూ-భారత్ సంబంధాలపై ఆయన మాట్లాడారు. రష్యా-చైనా మధ్య పెరుగుతున్న సంబంధాల మధ్య, భారత్ ఈయూ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరుగుతున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ కింద భారత్ తీసుకున్న చర్యలను రెండు అణ్వాయుధ దేశాల మధ్య సంఘర్షణగా వెస్టర్న్ మీడియా చిత్రీకరించడాన్ని విమర్శించారు. ఒసామా బిన్ లాడెన్ పాకిస్తాన్ సైనిక పట్టణంఅబోటాబాద్‌లో ఎలా సురక్షితంగా ఉన్నాడు..? అని ప్రశ్నించారు. ఇది కేవలం భారత్ పాకిస్తాన్ సమస్య కాదని, ఉగ్రవాదం గురించి అని, ఉగ్రవాదం చివరకు మిమ్మల్ని కూడా వెంటాడుతుందని హెచ్చరించారు. ఉక్రెయిన్ యుద్ధంలో పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షలకు భారత్ ఎందుకు మద్దతు తెలపలేదని ప్రశ్నించిన నేపథ్యంలో.. భారత్ ఉక్రెయిన్, రష్యాలతో మంచి సంబంధాలు కలిగి ఉందని చెప్పారు. భారత్‌పై పాకిస్తాన్ దాడులు చేసిన సమయంలో వెస్టర్న్ దేశాలు పాకిస్తాన్‌కి మద్దతు తెలిపిన విషయాన్ని జైశంకర్ గుర్తు చేశారు. స్వాతంత్య్రం అనంతరం పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్‌లోకి ఆక్రమణదారుల్ని పంపిన సమయంలో ఈ వెస్టర్న్ దేశాలు పాకిస్తాన్‌కి మద్దతు తెలిపాయని అన్నారు.



## చలరేగిన దక్షిణాఫ్రికా బౌలర్లు

### 4 వికెట్లు కోల్పోయి ఆస్ట్రేలియా

దక్షిణాఫ్రికా జట్టు 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ను అద్భుతంగా ప్రారంభించింది. లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో బుధవారం, జూన్ 11న ఫైనల్ మ్యాచ్‌లో ఉదయం సెషన్‌లోనే ఆస్ట్రేలియా టాపార్డర్ బ్యాటర్లు ఔటయ్యారు. సఫారీ పేసర్లు మార్కో జాన్సన్, కగిసో రబాడ బంతులకు ఆసీస్ బ్యాటర్ల వద్ద సమాధానం లేకుండా పోయింది. ఆస్ట్రేలియా తొలి సెషన్లోనే నలుగురు స్టార్ బ్యాటర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆస్ట్రేలియా ప్రస్తుతం లంచ్ సమయానికి 67/4 స్కోరుతో ఉంది. లంచ్ అనంతరం మొదటి రోజు ఆట కొనసాగుతోంది. ప్రస్తుత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్లు ఆస్ట్రేలియా టాపార్డర్ ను సఫారీ పేసర్లు ఓ ఆటాడుకున్నారు. మొదట ఉస్మాన్ ఖవాజా (0) డకౌట్ అయ్యాడు. 20 బంతులాడిన ఖవాజా సఫారీ పేసర్ రబాడ బౌలింగ్ లో ఔటయ్యాడు. వన్ డౌన్ బ్యాటర్ కామెరాన్ గ్రీన్ (4)ను సైతం రబాడ పెవిలియన్ బాట పట్టించాడు. మార్నస్ లాబుషేన్ (17), స్టీవ్ స్మిత్ ఆసీస్ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కానీ మార్కో జాన్సన్ బౌలింగ్ లో లబుషేన్ ఆడిన బంతిని కీపర్ వీరిన్నే అదుకోవడంతో నిరాశగా వెనుదిరిగాడు. దక్షిణాఫ్రికాకు తలనొప్పిగా మారతాడనుకున్న ట్రావిస్ హెడ్ (11) ను సైతం జాన్సన్ ఔట్ చేశాడు. హెడ్ ఆడిన బంతిని కీపర్ క్యాచ్ అందుకోవడంతో ఆసీస్ 4వ వికెట్ సైతం కోల్పోయింది. లంచ్ సమయానికి ఆస్ట్రేలియా 23.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేసింది. క్రీజులో స్టీవ్ స్మిత్ (37), వెబ్‌స్టర్ (0) ఉన్నారు.

# ఓపెనింగ్ కోసం రేసులో ముగ్గురు ప్లేయర్లు!

భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20న ఆరంభం కానుంది. ఆగస్టు 4 వరకు కొనసాగుతుంది. ఈ పర్యటన కోసం భారత జట్టు ఇంగ్లాండ్‌కు చేరుకుంది. గతంలో, ఇండియా ఎ జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు, టీమ్ ఇండియా కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ బ్యాట్ బలహీనంగా ఉన్నట్లు కనిపించింది. కాబట్టి, ఇప్పుడు కెఎల్ రాహుల్ స్థానం కూడా ప్రమాదంలో ఉందని చెప్పడం తప్పు కాదు. గత మ్యాచ్‌లో అభిమన్యు బ్యాట్ నిశ్శబ్దంగా ఉంది, కానీ రెండవ మ్యాచ్‌లో, జట్టు కెప్టెన్ అర్ధ సెంచరీ చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అభిమన్యు ఈశ్వరన్‌ను ఇండియా ఎ జట్టు కెప్టెన్‌గా నియమించారు. రెండవ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో, అభిమన్యు 13 బంతుల్లో 11 పరుగులకే ఔటయ్యాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, కెప్టెన్ బ్యాట్ నుండి పరుగులు వచ్చాయి. రెండో ఇన్నింగ్స్‌లో అభిమన్యు ఈశ్వరన్ 92 బంతుల్లో 80 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు బలమైన స్థితిలో ఉంది. అతను కొన్ని పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. కానీ అతని అద్భుతమైన ప్రదర్శన టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో పెద్ద తేడాను కలిగిస్తుంది. నంబర్ వన్ స్థానంలో బ్యాటింగ్ చేసిన అభిమన్యు, కెఎల్ రాహుల్‌తో కలిసి రెండో వికెట్‌కు 88 పరుగులు జోడించాడు. అభిమన్యుకు గతంలో భారత టెస్ట్ జట్టులో అవకాశం లభించింది. కానీ అతనికి చివరి 11 మందిలో అవకాశం రాలేదు. అయితే, రోహిత్ రిటైర్మెంట్ తర్వాత, ఈసారి అభిమన్యు టెస్ట్ క్రికెట్‌లోకి








అరంగేట్రం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. అభిమన్యు 102 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 7750 పరుగులు చేశాడు. ఈ కాలంలో, అతను 27 సెంచరీలు సాధించగా, 30 హాఫ్ సెంచరీలు కూడా అతని బ్యాట్ నుండి వచ్చాయి. భారత ఎ జట్టు ప్రాక్టీస్ మ్యాచ్‌లో కరుణ్ నాయర్ అద్భుతంగా రాణించాడు. డబుల్ సెంచరీ సాధించాడు. అంతకుముందు, కరుణ్ ఐపిఎల్, దేశీయ క్రికెట్‌లో కూడా చారిత్రాత్మక పని చేశాడు. కాబట్టి, కరుణ్ నాయర్ ఓపెనర్‌గా ఎంపిక కావచ్చు. మరోవైపు, కెఎల్ రాహుల్ కూడా సెంచరీ చేసి రోజును కాపాడుకున్నాడు. కాబట్టి ఇప్పుడు ఈశ్వరన్‌కు అవకాశం లభిస్తుందో లేదో చూడాలి. యశస్వి జైస్వాల్ ఓపెనర్ గా బరిలోకి దిగనున్నాడు. అయితే మరో ఓపెనింగ్ స్లాట్ కోసం ప్రస్తుతం తీవ్రమైన పోటీ నెలకొని ఉంది. రేసులో కేఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, సాయి సుదర్శన్ లు ఉన్నారు.

టీమిండియా : శుబ్‌మాన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్/వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), అభిమన్యు ఈశ్వరన్, మహ్మద్ జయస్వర్, మహ్మద్ జయస్వర్, బి.ఎస్. ప్రసిద్ కృష్ణ, కరుణ్ నాయర్, వాషింగ్టన్ సుందర్, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

## శ్రేయస్ ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై గంగూలీ తీవ్ర విమర్శలు



శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్‌తో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం సన్నాహాలు చేస్తోంది. యువ ఆటగాళ్లతో నిండిన ఈ జట్టుకు ఇంగ్లాండ్‌లో గెలవడం కష్టమే కానీ అసాధ్యం కాదు. ఇటువంటి సమయంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జూన్ 20 నుంచి భారత జట్టు తొలి టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. దీని కోసం జూన్ 7 నుంచి ఆటగాళ్లు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, కరుణ్ నాయర్ వంటి ఆటగాళ్ల అనుభవం ఈ పర్యటనలో తప్పకుండా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది యువ ఆటగాళ్లకు ఇంగ్లాండ్ పరిస్థితులు సవాలుగా మారనున్నాయి. ఓ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. " ఆస్ట్రేలియాలో మన యువ జట్టు అద్భుతంగా రాణించింది. అప్పుడు రోహిత్-విరాట్ లేరు. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, అభిమన్యు, యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్ తిరిగి వచ్చారు. నా దృష్టిలో ఇది వీరందరికీ ఒక అవకాశం.. ఎటువంటి ఒత్తిడి లేదు. ఈ పరిస్థితులు మీకు సవాలు విసురుతాయి కానీ మిమ్మల్ని తీర్చిదిద్దుతాయి కూడా."అని అన్నారు. ఈ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై సౌరవ్ గంగూలీ విమర్శలు గుప్పించారు. సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. " శ్రేయస్ అయ్యర్ ఒక సంవత్సరంగా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నాడు. శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉండాల్సింది. శ్రేయస్ అయ్యర్ జట్టు నుంచి బయట ఉండాల్సిన ఆటగాడు కాదు. అయ్యర్ ఇప్పుడు ఒత్తిడిలో కూడా మంచి ఇన్నింగ్స్ లు ఆడుతున్నాడు. బాధ్యతలను అర్థం చేసుకుంటున్నాడు. షార్ట్ బంతులను కూడా ఆడుతున్నాడు. టెస్ట్ క్రికెట్ భిన్నంగా ఉన్నప్పటికీ శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌లో చేరితే అతని సామర్థ్యాన్ని చూడాలని కోరుకుంటున్నాను." అని గంగూలీ పేర్కొన్నారు. శ్రేయస్ అయ్యర్ టెస్ట్ కెరీర్‌ను పరిశీలిస్తే.. 14 మ్యాచ్‌లలో 24 ఇన్నింగ్స్‌లలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్ తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్ జట్టుతో ఆడాడు.

## మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో స్మృతి మంధాన




తాజా ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్ విడుదలలో భారత్‌కు చెందిన స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన తన స్థానం నిలుపుకోవడంలో విజయవంతమైంది. ఆమె ఇప్పటికీ రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇదే సమయంలో, ఇంగ్లాండ్‌కు చెందిన వికెట్ కీపర్-బ్యాటర్ అమీ జోన్స్ అత్యుత్తమ ఫామ్‌లో ఉండటంతో తన ర్యాంకింగ్స్‌ను క్షణాల్లో మార్చేసింది. వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుత సెంచరీలతో మెరిసిన జోన్స్, %×జజ% మహిళల %ాణ×% బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు ఎగబాకి ఏడవ స్థానానికి చేరుకుంది. అయితే ఇది తాత్కాలికం కాకుండా, రెండవ వన్డేలో 98 బంతుల్లో 129 పరుగులు చేసిన ఆమె, తన స్థిరతతో ప్రస్తుతం నాలుగో స్థానానికి చేరి 689 రేటింగ్ పాయింట్లను సొంతం చేసుకుంది. ఈ స్థాయికి చేరుకోవడం ద్వారా జోన్స్, లారా వోల్వార్ట్, స్మృతి మంధాన, నాట్ స్కైవర్-బ్రంట్‌లుగా పేరొందిన అగ్ర శ్రేణి త్రయానికి సమీప పోటీదారిగా నిలిచింది. ఇంగ్లాండ్ జట్టు వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను అజేయంగా ముగించడంలో అమీ జోన్స్ కీలక పాత్ర పోషించింది. అదే జోష్‌ను టీ20 సిరీస్‌కి కూడా తీసుకెళ్లి, ఆ సిరీస్‌ను 3-0 తేడాతో గెలుచుకోవడంలో వారు సమర్థత చూపారు. జోన్స్ ఫామ్‌తో పాటు బౌలింగ్ విభాగంలో కేట్ క్రాస్ కూడా అదరగొట్టింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆమె మొత్తం మూడు వికెట్లు తీసింది. ముఖ్యంగా చివరి వన్డేలో 1/15తో అద్భుత ఆర్థికంగా బౌలింగ్ చేసి టీమ్ విజయంలో తనవంతు పాత్ర పోషించింది. ఈ ప్రదర్శన వల్ల ఆమె %×జజ% మహిళల %ాణ×% బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఎనిమిదో స్థానానికి చేరుకుంది. ఇప్పుడు రాబోయే భారత పర్యటన నేపథ్యంలో, అమీ జోన్స్, కేట్ క్రాస్‌లు తమ మెరుగైన ప్రదర్శనలతో ర్యాంకింగ్స్‌లో మరింత ఎత్తుకు చేరే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తంగా, ప్రస్తుతం మహిళల వన్డే క్రికెట్‌లో ర్యాంకింగ్స్ పోటీ అత్యంత ఉత్కంఠభరితంగా మారింది. లారా వోల్వార్డ్, మంధాన, నాట్ స్కైవర్‌లు టాప్‌లో కొనసాగుతుండగా, అమీ జోన్స్ తమ దూకుడు ప్రదర్శనతో అదే స్థాయికి చేరేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## ప్రాక్టీస్ సెషన్‌లో స్టేడియం పైకప్పునే బద్దలు కొట్టేశాడు




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2025)లో సూపర్ ఫ్లాప్ అయిన తర్వాత, భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఇప్పుడు ఫామ్‌లోకి తిరిగి వస్తున్నట్లు కనిపిస్తోంది. జూన్ 20న ప్రారంభమయ్యే టెస్ట్ సిరీస్‌కు ముందు భారత సీనియర్ జట్టు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తోంది. ఈ సమయంలో, పంత్ సిక్స్ కొట్టడంతో స్టేడియం పైకప్పు దెబ్బతింది. ఈఎస్‌పీఎన్ క్రిక్ ఇన్ఫో ఖాతా నుండి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో, వాషింగ్టన్ సుందర్ బంతిని నెట్స్‌లో రిషబ్ పంత్ భారీ షాట్ ఆడగా.. అది కాస్తా స్టేడియం పైకప్పును తాకింది. దాంతో స్టేడియం పైకప్పు విరిగిపోయినట్లు చూడవచ్చు.

ఐపీఎల్ 2025లో లక్నో సూపర్‌జెయింట్స్ రికార్డు స్థాయిలో రూ. 27 కోట్లకు కొనుగోలు చేసిన తర్వాత, పంత్ సీజన్ అంతా ఫామ్‌లో లేడు, చివరికి ఎటువంటి ప్రాముఖ్యత లేని మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. అతని జట్టు ఆ మ్యాచ్‌లో కూడా ఓడిపోయింది. అయినప్పటికీ, %దీజజ×% అతనికి భారత టెస్ట్ జట్టు వైస్ కెప్టెన్‌గా పదోన్నతి కల్పించింది. భారత క్రికెట్ జట్టు ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో ఒక వీడియో పోస్ట్ చేయబడింది. దీనిలో కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, రిషబ్ పంత్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజాతో సహా చాలా మంది ఆటగాళ్ళు యాక్షన్‌లో కనిపిస్తున్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సహా కోచింగ్ సిబ్బంది కూడా ఆటగాళ్లతో మాట్లాడుతూ నెట్స్‌లో చెమటలు పడుతూ వారికి మార్గనిర్దేశం చేస్తున్నారు. గిల్, పంత్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయగా, సిరాజ్ మరియు బుమ్రా బౌలింగ్ చేస్తున్నారు. ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ నాయకత్వంలో జట్టు ఫీల్డింగ్ కూడా ప్రాక్టీస్ చేసింది. ఒక వీడియో ప్రకారం, ఈ ప్రాక్టీస్ సెషన్‌లో ప్రధాన భాగం బుమ్రా మరియు కెప్టెన్ గిల్ మధ్య జరిగిన ముఖాముఖి పోరాటం. గిల్ బుమ్రా బంతులను వదిలేయడం లేదా ఇబ్బంది పడటం కనిపించింది.

## ఆర్సీబీ గెలుపు వీడియోను ఎందుకు తొలగించారు?

### విజయ్ మాల్యా కొడుకు ఆగ్రహం



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల తర్వాత తమ తొలి ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకుంది. రజత్ పాటిదార్ కెప్టెన్సీలో ఆర్సీబీ జట్టు ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి టైటిల్ సాధించింది. తొలి సీజన్ నుంచి ఆర్సీబీ తరఫున ఆడుతున్న విరాట్ కోహ్లీకి కూడా ఇది తొలి ఐపీఎల్ ట్రోఫీ. ఈ కారణంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరిగాయి. ఆర్సీబీ జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా కుమారుడు సిద్ధార్థ్ మాల్యా కూడా ఈ వేడుకలకు సంబంధించిన ఒక వీడియోను షేర్ చేశారు. అయితే ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ తొలగించింది. ఆర్సీబీ విజయం తర్వాత సిద్ధార్థ్ మాల్యా మ్యాచ్ చివరి క్షణాలకు సంబంధించిన కొన్ని వీడియోలను షేర్ చేశారు. ఆ వీడియోలో ఆయన టీవీ చూస్తున్నాడు. చివరి బంతి తర్వాత ఆర్సీబీ జట్టు గెలిచిన వెంటనే విజయ్ మాల్యా ఆనందంతో ఏడవడం ప్రారంభించారు. ఆయన కన్నీళ్లు ఆగడం లేదు. అయితే ఇన్‌స్టాగ్రామ్ ఆ వీడియోను తొలగించడమే కాకుండా.. సిద్ధార్థ్ మాల్యా ఖాతాపై కొన్ని రోజుల పాటు తన ఫాలోవర్లతో మాట్లాడకుండా నిషేధం విధించింది. సిద్ధార్థ్ మాల్యా ఇన్‌స్టాగ్రామ్ ఖాతాపై నిషేధం తొలగిపోగానే.. ఆయన ఒక వీడియో షేర్ చేస్తూ తన ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. "ఆర్సీబీ విజయం తర్వాత నేను ఒక భావోద్వేగ వీడియోను షేర్ చేశాను. చాలా మంది దానిని ఇష్టపడ్డారు. కానీ ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ తొలగించింది. నన్ను ఫాలోవర్లతో మాట్లాడకుండా నిషేధించింది. అందులో కాపీరైట్ విధానాన్ని ఉల్లంఘించారని ఆరోపించింది. అయితే అందులో కేవలం బ్యాక్‌గ్రౌండ్‌లో మ్యాచ్ దృశ్యాలు మాత్రమే ఉన్నాయి. ఇది పూర్తిగా అసంబద్ధం." అని సిద్ధార్థ్ మాల్యా అన్నారు. బీసీసీఐ, ఐపీఎల్ ఈ చారిత్రక క్షణాన్ని తన నుంచి లాగేసుకున్నాయని సిద్ధార్థ్ మాల్యా ఆరోపించారు. సిద్ధార్థ్ తొలి సీజన్‌లలో ఆర్‌సీబీకి మద్దతుగా ప్రతి మ్యాచ్‌కీ స్టేడియానికి వచ్చేవారు. కానీ బ్యాంక్ కుంభకోణం ఆరోపణల తర్వాత విజయ్ మాల్యా తన కుటుంబంతో సహా భారతదేశం విడిచి పారిపోయారు. 2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పుడు విజయ్ మాల్యా ఆర్‌సీబీ జట్టు యజమానిగా ఉండేవారు. కానీ ఇప్పుడు ఈ జట్టు యజమాన్యంలో ఆయనకు ఎటువంటి వాటా లేదు. 18 ఏళ్ల తర్వాత ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ తమ తొలి టైటిల్‌ను గెలుచుకుంది. నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించారు.

## ఆర్సీబీ ఫ్రాంచైజీలో వాటాను అమ్ముతారని జోరుగా ప్రచారం

### వార్తలపై బీఎస్సీ స్టాక్ ఎక్స్ చేంజీ ఆరా..

తమ ఫ్రాంచైజీని అమ్మేస్తురంటూ వస్తున్న ఊహాగానాలపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్మెంట్ స్పందించింది. తాజాగా బీఎస్సీ స్టాక్ ఎక్సచేంజీకి రాసిన లేఖలో దీనిపై స్పష్టత నిచ్చింది. నిజానికి ఇటీవల ఆర్సీబీ ఫ్రాంచైజీ టాక్ ఆఫ్ ద టౌన్ అయింది. ఈనెల 3న తొలి టైటిల్ గెలిచి, 18 ఏళ్ల కలను సాకరం చేసుకున్న ఈ జట్టుకు ఆ తర్వాత రోజే షాక్ ఎదురైంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం పరిసరాలలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, పదుల సంఖ్యలో అభిమానులు గాయపడ్డారు. అలాగే ఈ దుర్ఘటనపై కన్నెర్ర చేసిన కర్ణాటక ప్రభుత్వం ఫ్రాంచైజీ అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ డీఎన్ఏపై కూడా కేసులు నమోదు చేసి పలు అరెస్టులు చేసింది. ఈ నేపథ్యలో ఫ్రాంచైజీలో వాటాను అమ్మడానికి మేనేజ్మెంట్ సిద్ధమైందనే వార్తలు హల్చల్ చేశాయి. ఇన్నాళ్లు అందని ద్రాక్షలా ఉన్న టైటిల్ దక్కడంతోపాటు వివాదాల నుంచి బయట పడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో చర్చ జరిగింది. తాజాగా ఆర్సీబీ మేనేజ్మెంట్ దీనికి ఫుల్ స్టాప్ పెట్టింది. ఇక ఆర్సీబీ అమ్మకం వార్తలతో ఆర్సీబీ యాజమాన్యానికి చెందని కంపెనీల షేరు మూడు శాతం ఎగబాకింది. దీంతో రంగంలోకి దిగిన బీఎస్సీ స్టాక్ ఎక్స్ చేంజీ అమ్మకానిపై వివరణ కోరింది. దీనికి జవాబిచ్చిన యాజమాన్యం.. తమకు ఇప్పట్లో ఆర్సీబీని అమ్మే ఉద్దేశం లేదని, ఇవన్నీ పుకార్లేనని స్పష్టం చేసింది. దీంతో ఆర్సీబీ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఐపీఎల్‌ను ప్రారంభ ఎనిమిది జట్లలో ఆర్సీబీ ఒకటి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆర్సీబీ యాజమాని అయిన యునైటెడ్ స్పిరిట్స్‌ను విజయ్ మాల్యా సొంతం చేసుకున్నారు. యునైటెడ్ స్పిరిట్స్‌ను బ్రిటిష్‌కు చెందిన డియాజియో కొనుగోలు చేసింది. ఆ తర్వాత ఆర్‌సీబీ యాజమాన్యం డియాజియోకు వెళ్లింది. 2008 నుంచి ఐపీఎల్ ఆడుతున్న రాయల్ ఛాలెంజర్స్ ఈ ఏడాది తొలిసారి టైటిల్‌ను గెలుచుకుంది. దీంతో ఆ జట్టు అభిమానుల సంబరాలు అంబరాన్ని అంటాయి. అయితే అంతలోనే అనేక మలుపులు చోటు చేసుకున్నాయి. ఇక బెంగళూరు తొక్కిసలాటాపై ఐపీఎల్ మాజీ కమిషనర్ లలిత్ మోదీ విచారం వ్యక్తం చేశాడు. అలాంటి దుర్ఘటన జరిగి ఉండకుండా చర్యలు తీసుకునే ఉంటే బాగుండేనని వ్యాఖ్యానించాడు. బెంగళూరు తొక్కిసలాటలో అన్ని రంగాల వైఫల్యం కనిపిస్తోందని మోదీ వ్యాఖ్యానించాడు. ప్రభుత్వ అధికారులతోపాటు టీమ్ మేనేజ్మెంట్ సరిగ్గా ఏర్పాట్లు చేయకుండానే ఇంత భారీ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం సరికాదని తెలిపాడు. ఇలాంటివి అవాయిడ్ చేస్తే బాగుండేనని పేర్కొన్నాడు. నిజానికి ఉత్సవ వేడుకలను ఆదివారానికి షిఫ్ట్ చేయాలని పోలీసులు సూచించినా, విదేశీ ప్లేయర్లు అందుబాటులో ఉండరంటూ హడావిడిగా ఫ్రాంచైజీ యాజమాన్యం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

# బన్నీ కథతో..ఎన్టీఆర్ సినిమా

## రూట్ మార్చిన దర్శకుడు త్రివిక్రమ్



ప్రస్తుతం గత కొన్నిరోజులుగా త్రివిక్రమ్ తరువాతి ప్రాజెక్ట్స్ గురించే చర్చ నడుస్తోంది. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్,. త్రివిక్రమ్‌తో ఒక సినిమా చేయాల్సి ఉంది. డైనమిక్ ద్యూ అనే పేరుతో బన్నీ – త్రివిక్రమ్ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు కూడా. ఇక పుష్ప 2 తరువాత.. బన్నీ, అట్లీ సినిమాను ఓకే చేయడంతో పాటు పట్టాలు కూడా ఎక్కించేశాడు. అట్లీ– సినిమా అవ్వడానికి దాదాపు ఏడాది పడుతుంది. ఈలోపు గురూజీ.. ఎప్పటినుంచో వెంకటేష్ తో ఒక సినిమా చేయాలనుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ సినిమాను పట్టాలెక్కించి పనిలో ఉన్నాడు. ఇక ఇది కాకుండా రామ్ చరణ్ తో కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే చరణ్ కు కథ వినిపించడం, ఆయన ఓకే చెప్పడం కూడా జరిగిందట. అయితే చరణ్ తో సినిమా అనేసరికి.. అది బన్నీకి వినిపించిన కథనే అని టాక్ నడిచింది. అందుతున్న సమాచారం ప్రకారం.. చరణ్ కు గురూజీ చెప్పిన కథ బన్నీది కాదట. అది పూర్తిగా వేరని తెలుస్తోంది. ఇక బన్నీకి చెప్పిన కథను త్రివిక్రమ్.. ఎన్టీఆర్ కు చెప్పడానికి రెడీ అయ్యినట్లు– తెలుస్తోంది. అట్లీ– సినిమా తరువాత అయినా త్రివిక్రమ్ సినిమాకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా అనే నమ్మకం లేదు. దీంతో బన్నీతో సినిమాను క్యాన్సిల్ చేసుకొని ఆ కథను ఎన్టీఆర్ తో చేయాలని చూస్తున్నాడని టాక్. మైథలాజికల్ జోనర్ కాబట్టి.. ఎన్టీఆర్ బాగా సెట్ అవుతాడని, ఈ కథకు ఎన్టీఆర్ కూడా ఓకే చెప్పేలా ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబోలో అరవింద సమేత లాంటి హిట్ పడింది. ఇప్పుడు ఈ కాంబో రిపీట్ అవుతుంది. ఈ ఏడాదిలోనే గురూజీ.. వెంకటేష్ మూవీని పట్టాలెక్కిస్తాడు. అది వచ్చే ఏడాదికి రిలీజ్ అవుతుంది. దీని తరువాత చరణ్ మూవీ. ఒకవేళ చరణ్ కనుక బిజీగా ఉంటే.. ఎన్టీఆర్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడట త్రివిక్రమ్. ఇంకోపక్క ఎన్టీఆర్ .. వార్ 2 ను ముగించి ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా కూడా వచ్చే ఏడాదిలోపు పూర్తి అవుతుంది. ఎన్టీఆర్ కనుక గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా పట్టాలెక్కేస్తోంది. మరి ఎన్టీఆర్– త్రివిక్రమ్ కాంబో రిపీట్ అవుతుందో లేదో చూడాలి.



# మత్తెక్కించేస్తున్న శాలిని పాండే

శాలిని పాండే తరవాత పెద్దగా సినిమాల్లో కనిపించలేదు. బాలీవుడ్‌లో మాత్రం అవకాశాలు దక్కించుకుంటోంది. ఈ మధ్య ఈ అమ్మడు తన ఎక్స్‌పోజింగ్‌తో కుర్రకారును మత్తెక్కిస్తోంది. తాజాగా శాలిని ఫోటోలు హాట్‌హాట్‌గా మారాయి.



## ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్

ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనులు ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలైంది. పవన్‌కల్యాణ్‌తో పాటు– ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ సాగనుంది. ఈ చిత్రంలో పవన్‌కు జోడీగా శ్రీలీల నటిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్‌బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. పవన్ కళ్యాణ్‌తో పాటు– సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్–, లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు.



## లేడీ డాన్‌గా అనుష్క

కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్వకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్కడానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటు-ంది. పాత్ర రగ్గడ్‌గా..రఫ్‌గా ఉ ంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. అందుకోసం అనుష్క అదనంగా కష్టపడాల్సి ఉంటుంది. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.

## కుబేర నుంచి డుండుం పాట



నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న కాంబినేషన్‌లో టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన పాటలు, గ్లిమ్స్ టీ-జర్ మూవీపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఈనేపథ్యంలో ఈ చిత్రం నుంచి పీపీ డుండుండుం అంటూ కథానాయిక రష్మికపై చిత్రీకరించిన వీడియో సాంగ్‌ను మేకర్స్ బుధవారం ఉదయం విడుదల చేశారు. చైతన్య పింగళి సాహిత్యం అందించిన ఈ పాటను మంగ్లీ సోదరి ఇంద్రావతి చౌహాన్ ఆలపించగా రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చాడు. ఈ పాట వింటుంటే మరో హిట్ అవడమే గాక సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉ ంటుందని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463